# సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన..



**కర్నూలు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని కోడుమూరు రోడ్డులో ఉన్న కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ హాలులో ఎమ్మిగనూరు శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనవడు వివాహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను పరిశ్శీలించారు. జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ తెలిపారు. ఈ సంధర్భంగా బుధవారం ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ లో ముఖ్యమంత్రి పర్యటన బందో బస్తు నిమిత్తం వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వారికి ఎస్పీ దిశా, నిర్దేశం చేసి అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. సిఎం కాన్వాయ్ రిహార్సల్స్ పరిశీలించారు. ఎంట్రీ ఎగ్జిట్‌ల దగ్గర యాక్సెస్ కంట్రోల్ వారు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. బందో బస్తు విధులు నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , పోలీసు జాగీలాలు, బాంబ్‌స్క్వాడ్ బృందాలు, సెక్టర్ ఇంచార్జ్ అధికారులు , రూట్ బందోబస్తు ఆఫీసర్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా హెలిప్యాడ్, కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్ ను జిల్లా కలెక్టర్ సృజన పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఇతర భద్రత ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, సీఎం సెక్యూరిటీ అధికారి రాజారెడ్డి , అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగబాబు, డిఎస్పీలు, సిఐలు ఉన్నారు.


కర్నూలు | నంద్యాల

వార్త

15 ఫిబ్రవరి , 2024 గురువారం పేజీలు 4


## గో..ఎ..హెడ్.. 'అన్న' చంద్రబాబు

**నందికొట్కూరుటౌన్, పిబ్రవరి, 14, ప్రభాతవార్త :** నందికొట్కూరు నియోజకవర్గ రాజకీయ మలుపులకు మాజీ సీఎం చంద్రబాబునాయుడు మరోసారి క్లియరెన్స్ ఇచ్చారు. కొద్ది రోజులుగా నంద్యాల ఎంపీ, పాణ్యం, నందికొట్కూరు అసెంబ్లీ స్థానాలపై రోజకో పుకారు, రోజుకో చర్చ జరగడం ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఇప్పటికే పలుమార్లు నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ఈ మూడు స్థానాలపై బహిరంగ ప్రకటనలు చేశారు. అయినా ఈ రాజకీయ సస్పెన్స్‌కు తెరపడలేదు. దీంతో మరోసారి మాండ్ర శివానందరెడ్డి ఈ స్థానాలకు క్లియరెన్స్ ఇచ్చారు. తాను మాజీ సీఎం చంద్రబాబునాయుడును కలిసి ఎంపీతో పాటు అసెంబ్లీ స్థానాలపై చర్చించగా అలాంటి దేమీ లేదు, గో.. ఎ..హెడ్ .. అని భరోసా ఇస్తూ, మీ పనులు మీరు చేసుకుని ప్రచారం చేసుకోవాలని మాజీ సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చినట్లు బుధవారం మాండ్ర శివానందరెడ్డి తెలిపారు.



# జోరుగా సాగుతున్న.. కబ్జాల దందా..!

**ఎన్నికల వేళ నాయకులు చేసిన భూకబ్జాల కహానీలు బయటకు వస్తున్నాయి. ఈ విషయాలు నాయకులకు తీవ్ర ఆటంకాలుగా మారుతాయనడంలో సందేహం లేదు. కర్నూలు నగర శివార్లలో ఒక ప్రైవేటు స్థలం కబ్జా చేశారు. రాత్రికి రాత్రి ఫెన్సింగ్ వేశారు. ఆ స్థలాన్ని వంద సంవత్సరాల క్రితం తమ ముత్తాత అమ్మాడని... అప్పుడు తప్పులు జరిగాయని... అప్పటి అమ్మకం చెల్లదు... కావున ఈ స్థలం మాదే అంటూ దబాయిస్తున్నారు. ఈ వివాదంపై అధికారులు కాని, కోర్టులు కాని తీర్పు ఇచ్చాయా అంటే... స్థలం ఆక్రమించుకున్నాక అధికారుల వద్దకు లేదా కోర్టుకు వెళతామంటున్నారు. ఇది మీరు కావాలని చేస్తున్న వివాదం, వదిలేయండని బ్రతిమాలితే... సరే సెంటుకు రూ.3 లక్షలు చెల్లిస్తే వదిలేస్తామని హుకూం. ఈ విషయంలో సంబంధిత నాయకుడుకి మెరపెట్టుకుంటే కామెడీ డైలాగులు చెప్పి పంపాడు. ఈ కబ్జా వెనుక ఆ నాయుకుడే ఉన్నాడని బాధితులు వాపోతున్నారు. ఎన్నికల వేళ ఇలాంటి అక్రమాలపై తాము సైతం ప్రచారం చేస్తామని బాధతులంటున్నారు.**


• వివరాలు 2లో




**కర్నూలు, ప్రభాతవార్త :** ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భూకబ్జాలపై పలువురు నాయకులపై అభియోగాలు వచ్చాయి. ఇన్ని అభియోగాల నేపథ్యంలో కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఆయా పార్టీలు సీట్లు ఇచ్చే పరిస్థితి కూడా లేదు... ఇలాంటి పరిస్థితుల్లో కూడా సదరు నాయకులు కబ్జాలపై పట్టు వదలడం లేదు. దీంతో బాధితులు ఎన్నికల సమయంలో ప్రత్యేక ప్లెక్సీలు వేసి ఆ పార్టీ విషయాన్ని సదరు నాయకుడి బాగోతాన్ని ప్రజల ముందుకు తీసుకురావాలని చూస్తున్నారు. ఇదో కొత్త తరహా పోరాటమే. ఇక ఈ భూమి కబ్జా వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు నగర శివార్లలోని జోహరాపురం సమీపంలో బీకేసింగ్ రియల్ ఎస్టేట్ సంస్థ 4.21 ఎకరాల్లో 2008లో వెంచర్ వేసింది. పలువురు ప్రైవేటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మరికొందరు ఆ వెంచర్‌లో ప్లాట్లు కొన్నారు. ఆ ప్రాంతం ఇంకా పూర్తిస్థాయిలో డెవలప్ కానందున అక్కడ ఎవరు ఇల్లు కట్టుకోలేదు. ప్రస్తుతానికి ఆ స్థలం ఖాళీగా పొలం లాగా ఉంది. అయితే ఈ మధ్యకాలంలో ఆ స్థలానికి రాత్రికి రాత్రి ఫెన్సింగ్ వేశారు. ఆ స్థలం ట్రాక్టర్లు ప్రోక్లైన్లతో చదును చేసి అందులో ఉన్న ప్లాట్ లకు సంబంధించిన రాళ్లు పెరికివేశారు. అంతేగాక ఫెన్సింగ్ వద్ద బోర్డు పెట్టేశారు.

- జోహరాపురం వద్ద 4.21 ఎకరాలు కబ్జా
- సెంటుకు రూ.3 లక్షల చొప్పున రూ.13 కోట్లు ఇస్తే వదిలేస్తామంటున్న కబ్జా వీరుడు
- నాయకుడికి ఫిర్యాదు చేస్తే కామెడీ డైలాగులు చెప్పాడంటున్న బాధితులు
- విఎల్‌టి కడతామంటే కొలతలు తేల్చని మునిసిపల్ అధికారులు
- తాసిల్దార్‌కు ఫిర్యాదు చేస్తే స్పందించని వైనం
- పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు కట్టేందుకు నిరాకరణ

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య..!

- రైతుకు రూ.15 లక్షలు అప్పులు
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న గ్రామస్తులు
- కేసు నమోదు చేసిన పోలీసులు



**మంత్రాలయం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** మంత్రాలయం మండ లం మాధవ రం పోలిస్ స్టేషన్ పరిది. లోని టి.నారాయణపు రం గ్రామంలో అప్పుల బాధతో ఓ రైతు మృతి చెందాడు. మాధవరం ఏఎస్ఐ బందేనవాజ్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రైతు హరిజన ప్రసాద్(44) అనేరైతు తనకున్న రెండెకరాల పొలం లో పంటలు సాగుచేసుకొని జీవిస్తున్నాడు. అయితే గతకొన్ని సం.లుగా పంటలు సరిగా పండకపోవ డంతో పెట్టిన పెట్టుబడి డబ్బులు కూడా రాలేదు. ఈ పొలాల్లో పత్తి, మిరప తదితర పంటలను సాగుచేశాడు. సుమారు రూ.15 లక్షలు అప్పులపాలయ్యాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనోవేదనకు గుర య్యాడు. ఈ అప్పులు తీర్చలేక చావే శరణ్యమని భావించాడు. మంగళవారం రాత్రి తమఇంటిలో ఉన్న క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి రైతును మెరుగైన వైద్యం నిమిత్తం ఎమ్మిగరూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే కోలుకోలేక బుధవారం ఆసుపత్రిలో మృతి చెందాడు. మృతు నికి భార్య పద్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## రైలుకింద పడి వ్యక్తి మృతి

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** నంద్యాల - గుంటూరు రైల్వే పరిధిలోని పొన్నాపురం రైల్వేట్రాక్ వద్ద రైలు ఎక్కబోతు ప్రమాదవశాత్తు కాలుజారీ రవికుమార్ (35) అనే వ్యక్తి మృతిచెందారు. మృతుడు నూనెపల్లెకు చెందిన వాడు. నంద్యాల నుండి గుంటూరు ఫ్రిజర్ పార్సల్ బుక్‌చేసి అదే రైలు ఎక్కుతుండగా ఈప్రమాదం సంభవించిందని నంద్యాల జిఆర్‌పి పోలీసుల తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరంకు ఘన నివాళ్లు

**- జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు**

**నంద్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలను జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు కొనియాడారు. బుధవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103 జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరు జ్యోతిని వెలిగించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ల అర్పించారు. కార్యక్రమంలో ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, డిఆర్వో పద్మజ, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి చింతామణి, దళిత సంఘాల నాయకులు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా కల్లూరు మండలంలోని పెద్దపాడు గ్రామంలో 1921 ఫిబ్రవరి 14న దళిత కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదిగి ఉన్నత పదవులను అలంకరించి దేశానికి ఎనలేని సేవలు చేశారన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవలు అందించడంతో పాటు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అందరి మన్ననలను పొందారన్నారు. సమాజానికి వెనుకబడిన వర్గాలకు ఎంతో సేవ చేశారని ప్రతిఒక్కరు ఆయన బాటలో నడవాలన్నారు. దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య జీవిత చరిత్ర, దేశానికి అందిచిన సేవలను విపులీకరించారు. దళిత నాయకులు జాన్సన్, మహేశ్వరీ, గుర్రపు లక్ష్మీ తదితరులు దామోదరం సేవలను కొనియాడుతూ అంబేద్కర్ విగ్రహాస్థాపనకు స్థలం కేటాయించాలని కలెక్టరును కోరారు. కార్యక్ర మంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సి సలోమి, దిలీప్‌రాజు, శ్రీనివాసులు, జీవన్‌రాజు, కృష్ణ, రామచంద్ర, బాలనాగన్న, లక్ష్మణ్, బాలకృష్ణ, రాజ్‌కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## కొలనుభారతి క్షేత్రంలో వైభవంగా.. వసంత పంచమి వేడుకలు

- : అక్షరాబ్యాసాలతో మారుమ్రోగిన కొలనుభారతి ఆలయం
- : తెల్లవారుజామున శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు
- : ట్రాఫిక్ జామ్‌లో ప్రత్యేక చొరవ తీసుకున్న ఆత్మకూరు డిఎస్పీ
- : అమ్మవారికి ప్రత్యేక పూజలు అందించిన పలువురు ప్రముఖులు
- : 10వేల మందికి పైగా హాజరైన్నట్లు ఈఓ వెల్లడి







**ఆత్మకూరు ఫిబ్రవరి14,ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన సరస్వతీదేవిగా భక్తులచే విరివిగా పూజలు అందుకుంటున్న కొలను భారతి దేవి ఆలయంలో అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా వసంత పంచమి వేడుకలు బుదవారం అంగరంగ వైభవంగా క్షేత్రంలో కొనసాగాయి. ముందుగా ఆలయ ఈఓ మోహన్‌కుమార్ కమిటి చైర్మన్ వెంకటనాయుడు ఆధ్వర్యంలో శ్రీశైలం దేవస్థానం నుంచి వచ్చిన పట్టువస్త్రాలు అమ్మవారికి సమర్పించారు. సుదూరా ప్రాంత చిన్నారులకు అక్షరబ్యాసలు చేసేందుకు అమ్మవారిని చేరుకోని విద్య వర ప్రదాయిని నమస్తే అంటూ భక్తితో వేడుకున్నారు. సరస్వతిదేవి అలంకరణలో కొలనుభారతి దేవి అమ్మవారు భక్తాదులకు ప్రాతఃణాలన అమ్మవారికి మహన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం సహ స్రనామ కుంకుమర్చాన, పుష్పార్చాన మహమంగళహారతి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీశైలం దేవస్థానం సూపరిడెంట్ జి.స్వాములు, అర్చకులు సత్యనారాయణ స్వామి, వీరయ్య, రాములు అమ్మవారికి సంప్రదాయ బద్ధంగా పట్టు వస్త్రాలను అందించారు. ఆలయంలో అంరగంగ వైభవంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తాదులు రావడంతో కొలనుభారతి క్షేత్రంలో పండుగ వాతవరణం నెలకొంది. అమ్మవారిని 10వేలమందికి పైగా దర్శించుకోగా కటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి సన్నిదిలో వసంత పంచమిని పురష్కరించుకోని అక్షరబ్యాస వేడుకగా జరిగాయి. వందల సంఖ్యలో భక్తాదులు అమ్మవారి సన్నిదిలో చిన్నారులకు అక్షరబ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. సామూహిక లక్షరాభా ్యసాలతో అమ్మనిక్షేత్రం పులకించిపోయింది. ఇక్కడ అక్షరబ్యాసాలు నిర్వహిస్తే చిన్నారుల భవిష్యత్ ఉత్తమంగా ఉంటుందని విద్యాబుద్దులు అమ్మవారు అనుగ్రహిస్తారని భక్తులు ప్రగాడ విశ్వాసం అమ్మవారి ఆలయ ప్రాంగాణంలో వేదపండితుల మంత్రోశ్చరణల నడుమ తల్లితండ్రులకు చిన్నారులకు భీజాక్షరాలు దిద్దించి అక్షరబ్యాస కార్యక్రమం చేశారు. సుమారు 613 మంది చిన్నారులకు అక్షర్యాసలు అమ్మవారి సన్నిదిలో జరిగాయి...


• వివరాలు 2లో


# రాజకీయాల్లో ఉన్న వారికి ఓర్పు..సహనం..కలిగివుండాలి..!

- రాజకీయాల్లో ఒదిగి ఉండాలి..పదవులు ముఖ్యం కాదు..
- రూ.5.34కోట్లతో మార్లమడికి బిటి రోడ్డు నిర్మాణం కొరకు భూమిపూజ చేసిన మంత్రి గుమ్మనూరు

**ఆలూరు,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** రాజకీయాల్లో ఉన్న వారికి ఓర్పు..సహనం..కలిగి ఉండాలని అలాగే పదవులు ముఖ్యం కాదు..రాజకీయాల్లో ఒదిగి ఉండాలని..రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం ఆలూరు నియోజక వర్గంలోని హొళగుంద మండల కేంద్రం నుండి మార్లమడికి వరకు రూ.5.34కోట్లతో బిటి రోడ్డు నిర్మాణం కొరకు మంత్రి భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ ఆంధ్ర-కర్ణాటక సరిహద్దులో రాకపోకలకు ఈ బిటిరోడ్డు వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. హొళగుంద నుండి మార్లమడికి వరకు 5కి.మీ రోడ్డు పనులు పూర్తవడం ద్వారా ఆంధ్ర-కర్ణాటక రాష్ట్రాలకు రవాణా వ్యవస్థ మెరుగు పడుతుందన్నారు. ప్రజలకు రవాణా ద్వారా మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో నూతన బిటి రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. రోడ్డు మరియు గ్రామ సచివాలయం,వైఎస్సార్ హెల్త్‌క్లినిక్, వైఎస్సార్ రైతుభరోసా కేంద్రాలు,నవరత్నాలు పేదలందరికి ఇళ్లు, నిర్మాణాలు వంటి శాశ్వతంగా నిలిచిపోయే పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి ప్రాధాన్యత కల్పించారన్నారు. రాజకీయాల్లో ఉన్న వారు ఓర్పు సహనం కలిగి ఉండాలని, నాయకుడంటే ప్రజలకు సేవ చేసి ప్రజల మనసు గెలవాలన్నారు. ప్రజలకు మంచి చేస్తే వారి గుండెల్లో గుడి కడతారన్నారు. అంతకుముందు వాల్మీకి సర్కిల్‌లో మంత్రి గుమ్మనూరు జయరాం,సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామిలకు నాయకులు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వాల్మీకుల ఆరాధ్య దైవమైన శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి మంత్రి జయరాం పూలమాలలు వేశారు. అనంతరం హొళగుందలోని వైసిపి నాయకులు కుమారస్వామి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై రిబ్బన్‌కట్ చేశారు. కుమారస్వామి మంత్రి సోదరులకు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ,ఈఈ వెంకటప్రసాద్, డిఈ భాస్కర్,ఏఈ చంద్రశేఖర్,కాంట్రాక్టర్ రఘు, హొళగుంద మాజీ సర్పంచ్ రాజాపంపన్నగౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ కోగిలతోట శేషప్ప, సింగల్ విండో చైర్మన్ వందవాగిలి మల్లికార్జున, ఇంగళదహాల్ ఎంపిటిసి మల్లికార్జున,జిల్లా కార్యదర్శి రాంభీమ్ నాయుడు, వెంకటేష్,హాలహర్వి జడ్‌పిటిసి లింగప్ప, హొళగుంద ఎంపిపి తనయుడు ఈసా, కోగిలతోట వెంకటేష్,ముద్దటమాగి బీరప్ప,ఎంపిటిసి మల్లయ్య,వైస్ ఎంపిపి గాదెమ్మ భర్త హనుమప్ప, వైస్‌ఎంపిపి-2 తనయుడు కెంచప్ప తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమంతోపాటు.. అభివృద్ధికి పెద్దపీట

**: రైతు భరోసా కేంద్రం సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**




**బనగానపల్లె, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో రూ.61.80 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రం భవనం మరియు పలు సీసీ రోడ్లను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు బుధవారం ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే,జెడ్పీ చైర్మన్‌లను గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. అనంతరం రూ.21.80 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్ర భవనంను అలాగే రూ.40లక్షలతో నూతనంగా నిర్మించిన పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం విజయ పాలడైరీ పాల ఉత్పత్తిదారులకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఐదు మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.5వేల చెక్కును ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత సంక్షేమంతోపాటు

## 2 పోలీసు ఔట్ పోస్టుల ఏర్పాటుకు అనుమతి

**: కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్.విజయరావు**

**కర్నూలు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు ఎయిర్ పోర్టు వద్ద పోలీసు ఔట్ పోస్టు మరియు మంత్రాలయం దేవస్థానం దగ్గర ఒక టూరిస్టు పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఏయిర్ పోర్టు వద్ద ప్రముఖుల భద్రత మరియు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓర్వకల్లు ఎయిర్ పోర్టు నందు పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. అదే విధంగా కర్నూలు జిల్లా మంత్రాలయం దేవస్థానంకు వచ్చే భక్తులు, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా టూరిస్టు పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. ఓర్వకల్లు పోలీసు ఔట్ పోస్టు మరియు మంత్రాలయం దేవస్థానం దగ్గర టూరిస్టు పోలీసు ఔట్ పోస్టులలో భద్రత, రక్షణ పరంగా ఇన్ స్పెక్టర్ స్థాయి అధికారిని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా తగినంత పోలీసు సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయరావు తెలిపారు.

## వైఎస్సార్ నాలుగో విడత చెక్కు పంపిణీ..

**- మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యం ; ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**
**- మండలంలో 597 గ్రూపులకు రూ.2.12 కోట్ల చెక్కుల పంపిణీ**



**గడివేముల, ఫిబ్రవరి14, ప్రభాతవార్త;** మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రమైన గడివేములలో వెలుగు కార్యాలయ ఆవరణలో బుధవారంనాడు 4వ విడత ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరా పథకం కింద నాలుగు విడతల్లో రుణాలు మాఫీ చేశారన్నారు. మండలంలోని 597 గ్రూపులకు గానూ 7,164 సభ్యులకు రూ.2.12 కోట్ల మెగా చెక్‌ను ఎమ్మెల్యే చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అలాగే కరిమద్దెల గ్రామంలో నూతనంగానిర్మించిన సచివాలయం, ఆర్‌బీకే, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ సెంటర్‌తో పాటు సీసీ రోడ్డు, డ్రెయినేజీల ప్రారంభం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్‌శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీఎం హాజరత్, ఏపీఎఫ్ ప్రసాద్, ఎంపీపీ నాగమద్దమ్మ, డీటీ గురునాథం, పొదుపు ఐక్య సంఘం ప్రెసిడెంట్ అనురాధ, జిల్లా వ్యవసాయ విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యూత్ వింగ్ సెక్రటరీ ద్వారం శ్రీకాంత్‌రెడ్డి, గని ఆనంద్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, చంద్రశేఖం రెడ్డి, రఘు మాధవరెడ్డి, కాలు నాయక్, బండపల్లి రమేష్, ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, సర్పంచ్ రవణమ్మ, రామకృష్ణారెడ్డి, రవిరెడ్డి, గని ప్రతాప్‌రెడ్డి, సీసీలు, పొదుపు ఐక్య సంఘం సభ్యులు, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేటితో తీరిన పట్టణవాసుల ట్రాఫిక్ సమస్య



**బనగానపల్లె, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రధాన రహదారి అయిన జీఎం టాకీస్ నుండి ప్రభుత్వ అతిథి గృహం వరకు రూ.8కోట్లతో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టి సెంట్రల్ లైటింగ్‌ను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల జిల్లా రోడ్ల భవనాలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్‌రెడ్డిల చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. జీఎం టాకీస్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి పెద్దఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జీఎం టాకీస్ వద్ద రోడ్డు వెడల్పు కార్యక్రమం ప్రారంభోత్సవ శిలాఫలాకాన్ని ప్రారంభించిన అనంతరం జీఎం టాకీస్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వచ్చి చేసిన అభివృద్ధిని పరిశీలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ సమీపం వద్ద సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రూ. 8కోట్లతో బనగానపల్లె పట్టణ ప్రధాన రహదారి అయిన జీఎం టాకీస్ నుంచి ప్రభుత్వ గెస్ట్‌హౌస్ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేయడమే కాకుండా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసి పట్టణాలకు ధీటుగా బనగానపల్లె పట్టణాన్ని సుందరీకరణం చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా పెట్రోల్‌బంకు కూడలి నుంచి బేతంచెర్ల రహదారిని కూడా రూ. 4కోట్లతో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేయడమే కాకుండా సెంట్రల్ లైటింగ్‌కు కూడా పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. బనగానపల్లె పట్టణవాసుల ట్రాఫిక్ సమస్య నేటితో తీరిందని గుర్తు చేశారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో బనగానపల్లె పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా రూ. 22కోట్లతో వంద పడకల ప్రభుత్వాసుపత్రిని కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి పనుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతుంటే తెలుగుదేశంపార్టీ నాయకులు కళ్లులేని కబోదుల్లా అభివృద్ధి జరగడంలేదని తమ పచ్చ మీడియా ద్వారా ప్రజలకు మోసపూరిత సమాచారాన్ని అందించడం జరుగుతుందని వీటన్నింటిని కూడా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో మరోమారు తెలుగుదేశంపార్టీని భూస్థాపితం చేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా అలాగే బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి, కోవెలకుంట్ల డివిజన్ ఇంజనీర్ సునీల్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ డి.ఉసేని, జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి అత్తార్ జాహీద్ ఉసేన్, అబ్దుల్ ఫైజ్, డాక్టర్ మహమ్మద్ ఉసేన్, బనగానపల్లె మండల జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, జిల్లా వైసీపీ మైనార్టీసెల్ కార్యదర్శి పెద్దన్న, మండల పరిషత్ కో ఆప్షన్‌మెంబర్ అనిల్, సైకిల్‌షాప్ మహబూ బ్‌వలి, కూరగాయల రహిమాన్, 6వ వార్డుమెంబర్ కుమ్మరి సురేష్, అల్లి ఉసేన్, గాజుల వలి, ఖానిక్, కైప ప్రతాప్‌రెడ్డి, సూరా కిషోర్, పత్తి రాముడు, మిట్టపల్లె కాటసాని రామకృష్ణారెడ్డి, పాపిరెడ్డి రామసుబ్బారెడ్డి, యనకండ్ల సాధుల శివశంకర్‌రెడ్డి, బొబ్బల రాజశేఖర్‌రెడ్డి, జోలాపురం నాగార్జునరెడ్డి, కృష్ణారెడ్డి, దస్తగిరి, గౌస్‌పీర్, దుర్గాహోటల్ కృష్ణారెడ్డి, విఠలాపురం వీరారెడ్డి, కొండపేట హాజీ, సబ్జాన్, జీఎం నజీర్, బీసీ కాలనీ శ్రీనివాసులు, చక్రవర్తి సాధక్ హుస్సేన్, బీసీ కాలనీ దేవుడు, యూనుస్, బీసీ కాలనీ రసూల్, బీసీ కాలనీ షేక్షా, పాషా, షేక్షావలి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న.. కబ్జాల దందా...!

**(మొదటి పేజీ తరువాయి ) :** అక్కడి ప్లాట్‌ల ఓనర్లు.. ప్రస్తుత బాధితులు బోర్డు పెట్టిన వారిని కలిశారు. ఆ స్థలానికి సంబంధించి తమ డాక్యుమెంట్లన్నీ ఆయనకు చూపించారు. అందుకు సదరు వ్యక్తి ఆ స్థలం 100 సంవత్సరాల క్రితం తమదేనని అప్పట్లో తమ ముత్తాత అమ్మడంలో తప్పులు ఉన్నాయని పేర్కొన్నాడు. పాత తేదీలతో ఉన్న కాగితాలు చూపించాడు. 1920 కాలంలో జరిగిన వాళ్ళ తాత అమ్మకం చెల్లదు కావున ఆ పొలం తమదేనంటున్నాడు. అమ్మకం చెల్లదని ప్రభుత్వం నుంచి కాని, కోర్టు నుంచి కాని ఆర్డర్ ఉందా అంటే లేదంటాడు. మొదట భూమిని స్వాధీనం చేసుకుని తరువాత ఆర్డర్ తెచ్చుకుంటానంటున్నాడు. వాళ్ల తాత కాలం నుంచి ఇప్పటి వరకు ఆ స్థలం ఏడుగురు కొన్నారు. తిరిగి అమ్మారు. చివరగా రియల్టర్ తీసుకొని నిబంధనల మేరకు వెంచర్ వేశాడు. వెంచర్లో ప్లాట్లను సుమారు 100 మ ంది కొన్నారు.

సదరు స్థలంలో ట్రాక్టర్‌తో పనులు చేస్తుండగా బాధితులు అడ్డుకున్నారు. అక్కడ ఉన్న ఓ పదిమంది మీకు ఏదైనా హక్కు ఉంటే చట్ట ప్రకారం తేల్చుకోండి... ఇక్కడికి వస్తే సహించేది లేదని బాధితులను బెదిరించారు. వాదనలు జరిగాక చివరకు ఒక సెంటు స్థలానికి రూ.3 లక్షల చొప్పున ఇస్తే స్థలాన్ని వదిలేస్తానని.. లేదంటే వివిధ రకాలుగా వివాదం నడుపుతానని బెదిరించారు. అంటే మొత్తం కబ్జాలోకి తీసుకున్న 4.21 ఎకరాల భూమికి 13 కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తున్నాడు. ఇది ఎక్కడి అన్యాయమని లబోదిబోమన్న బాధితులు... సెంటుకు రూ.30 వేలు ఇస్తామని చెప్పారు. కాదు కూడదు అని బెదిరించారు. దీంతో వారు సంబంధిత నాయకుని వద్దకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. అయితే స్థలం దగ్గర బెదిరించిన పదిమంది ఆ నాయకుని కార్యాలయం వద్ద ఉన్నారు. బాధితులకు విషయం అర్థమైపోయింది. అయితే తమ సమస్య చెప్పుకుంటే కనికరిస్తాడేమోనని ఆశతో ఆ నాయకుడిని కలిశారు. తమ స్థలం కబ్జాకు గురైందని వివరించారు. కబ్జా చేసిన వ్యక్తి డబ్బు అడుగుతున్నాడని తెలిపారు. అందుకు ఆయన "కబ్జా చేయడం డబ్బు అడగడం ఇదేదొ మంచి వ్యాపారంలా ఉంది" అంటూ సెటైర్ వేశాడు. మరి తమకు న్యాయం చేయండి అని అడిగితే కనుక్కుంటా అన్నాడే కానీ, బాధితులు చెప్పిన వ్యక్తిని పిలిపిస్తానని కానీ, రెవెన్యూ వారికి కానీ, పోలీసులకు గాని చెప్పి న్యాయం చేస్తాననే మాట ఆయన నోటి నుంచి రాలేదు. దీంతో ఆ నాయకుడి పరిస్థితి బాధితులకు అర్థమైంది.

చట్ట ప్రకారం పోరాడుదాం అని భావించిన సదరరు ప్లాట్ల యజమానులు మునిసిపల్ కార్యాలయాన్ని సంప్రదించారు. తమ స్థలానికి వేకెన్సీ ల్యాండ్ టాక్స్ చెల్లించేందుకు డిమాండ్ నోటీసులు ఇవ్వాలని కోరారు. అయితే అక్కడ ఒక ఉద్యోగి ఆ విషయంలో సలహాలు ఇచ్చాడే కాని వీఎల్‌టీ ఎంత కట్టాలి అనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. దీంతో బాధితులు సంబంధిత తాసిల్దార్‌ను కలిశారు. తమ స్థలం రికార్డుల ప్రకారం పక్కాగా ఉందని... కానీ 100 సంవత్సరాల క్రితం అమ్మకంలో లోసుగులు ఉన్నాయని తమ భూమిని కబ్జా చేశారని ఫిర్యాదు చేశారు. ఊ.. ఆ.. అంటూ సమాధానము చెప్పాడే కానీ సమస్యపై ఆయన ఏమి స్పందించలేదు. దీంతో బాధితులు కర్నూలు జిల్లా ఎస్పీని కలిశారు. తమ సమస్యను ఫిర్యాదుగా ఇచ్చారు. ఆయన సదరు ఫిర్యాదును కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఫార్వర్డ్ చేశాడు. అక్కడి అధికారులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయలేదు. పంచాయతీ చేస్తామనే రీతిలో సదరు కబ్జాదారున్నీ పిలిపించారట, ఆయనతో మాట్లాడారు. కానీ కేసు నమోదు చేయలేదు. చివరకు బిజీగా ఉన్నామని.. తర్వాత రండి అని మాత్రం చెప్పారని బాధితులు చెబుతున్నారు. దీంతో ఈ విషయంపై ఏం చేయాలి అని బాధితులు వాపోతున్నారు. ఓ నాయకుడు తలుచుకుంటే కబ్జా వ్యవహారం ఎలా ఉంటుంది అనేది బాధితులు స్పష్టంగా తెలియజేస్తున్నారు. ఈ వ్యవహారంలో అధికారులు చట్ట పరిధిలో తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. అంతే కాక ఈ విషయంలో బాధితులు ఎన్నికల సమయంలో తమ సమస్యను బాగా ప్రచారం చేయాలని బావిస్తున్నారు. ఫ్లెక్సీల రూపంలో కూడా ప్రజలకు తెలియజేస్తామని చెబుతున్నారు.

**వివరణ ...** ఈ విషయంలో కొందరు తమకు ఫిర్యాదు చేశారని 3 టౌన్ సిఐ తెలిపారు. అయితే అది పూర్తిగా సివిల్ మేటర్ అన్నారు. టైటిల్ డీడ్‌కు సంబంధించిన వ్యవహారమనా న్నరు. ఇందులో ఎవరిది కరెక్టని చెప్పలేమన్నారు. ఈ విషయంలో కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకుంటే తాము కేసు నమోదు చేస్తామన్నారు.

## రైతులు వ్యవసాయంతో పాటు పశు పోషణ ద్వారా కూడా ఆదాయం పొందవచ్చును.

**కర్నూలు రూరల్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ;** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ రాకేష్ కశ్యప్ గార్గేయపుర గ్రామంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ బ్రాంచి నూతన భవనం ను బుధవారం రోజున ముఖ్య అతిథులుగా పాల్గొన్న చైర్మన్ రాకేష్ కశ్యప్, ప్రాంతీయ రీజనల్ మేనేజర్ నవీన్ కుమార్ తో కలిసి బ్రాంచ్ ను ప్రారంభోత్సవం చేశారు కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు, వ్యాపారస్తులు, బ్యాంకు ఖాతాదారులను, పొదుపు సంగం మహిళలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి బ్యాంకు వారు వేదికను ఏర్పాటు చేయగా చైర్మన్ రాకేష్ కశ్యప్, ప్రాంతీయ రీజనల్ మేనేజర్ నవీన్ కుమార్ లు కార్యక్రమంలో ఖాతాదారులకు అనేక విషయాలపై అవగాహన కలిగించారు. బ్యాంక్ చైర్మన్ రాకేష్ కశ్యప్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ లో పంట రుణాలతో పాటు హౌసింగ్ లోన్స్, వెహికల్ లోన్స్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కు రుణ సౌకర్యం కల్పిస్తున్నామని వారు ఈ సందర్భంగా ఖాతాదారులకు తెలిపారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ గతంలో బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేయాలంటే ఎంతో ప్రాసెస్ ఉండేదని కానీ ఇప్పుడు ఈ ఆధునిక యుగంలో టెక్నాలజీ బాగా అభివృద్ధి అయినందువలన దేశంలో ఎక్కడైనా ఉన్న అకౌంటు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఓపెన్ చేయాలంటే ఆన్లైన్ ద్వారానే సరియైన ధ్రువపత్రాలు పొందుపరిచి అకౌంటు ఓపెన్ చేయవచ్చని ఖాతాదారుల సౌకర్యార్థం ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చామని వారు అన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ మన దేశంలో ఎక్కువమంది రైతులు వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారని ఇప్పుడున్న వాతావరణ పరిస్థితులు, మరియు పంటలకు వచ్చే తెగుళ్ల వలన రైతులకు నష్టాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అందువలన రైతులు బర్రెల పెంపకం, గోవుల పెంపకం, గొర్రెలు మేకల పెంపకం, కోళ్ల పెంపకం, చేతివృత్తుల ద్వారా కూడా ఆదాయం పొందవచ్చునని ఆయన అన్నారు. బ్యాంకు అనే వ్యవస్థ డబ్బున్న వారి నుండి డిపాజిట్లను సేకరించి తిరిగి ఆ డబ్బును రుణాల రూపంలో వినియోగదారులకు అందజేస్తుందని ఆయన అన్నారు. బ్యాంకు నుండి రుణాలు పొందిన ప్రతి ఒక్కరూ సకాలంలో బ్యాంకులో రుణాన్ని తిరిగి కట్టి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని వారు ఖాతాదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రీజనల్ మేనేజర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ గార్గేయపురం శాఖ సంవత్సరం టర్న్ అవర్ సుమారుగా 83 కోట్లు వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తాయని ఆయన అన్నారు. అదే విధంగా వారు మాట్లాడుతూ బ్యాంకు రుణాలు అందజేసేది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవడానికి మరియు వారు ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి అని ఆయన అన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ దేశంలో 43 గ్రామీణ బ్యాంకులో ప్రజలకు సేవ సేవలు అందజేస్తున్నాయని వీటిలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నెట్వర్క్ లో నెంబర్ వన్ స్థానాన్ని క పొందిందని ఆయన అన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ జీవన్ జ్యోతి, జీవన్ సురక్ష అనే, అనే బీమా లను ఉపయోగించుకోవాలని వారు ఖాతాదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బి.సాహిత్య, ఫీల్డ్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు, మరియు బ్యాంకు సిబ్బంది, గార్గేయపురం, కలమందలపాడు, దిగువపాడు, మాస్ పేట, శివరామపురంగ్రామాల ఖాతాదారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రికి వైద్యపరికరాల విరాళం

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రేణుక మల్టీస్పెషాలిటి హాస్పటల్ కర్నూలు వారు ఆసుపత్రికి వచ్చే పెషెంట్లకు అవసరమయ్యే వైద్యపరికరాలు విరాళం ఇవ్వడానికి ముందుకు వచ్చిన డా.జె రఘునాథ్‌రెడ్డికి అడిషనల్ డిఎంఈ అండ్ సూపరిండెంట్ డా.వి.వెంకటరంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వెంకీ కంపెనీ 2, సక్సెస్ అపరేటర్స్ మరియు 5 డైమండ్ బీపీ అపరేటర్స్‌ను విరాళం చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రేణుకా మల్టీ స్పెషాలిటి హాస్పటల్ కర్నూలు సిబ ్బంది లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## హాట్రిక్ కొట్టాలంటే ఆదిమూలపు సతీష్‌ను మార్చాల్సిందే ...

– వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌కు కాదని కొత్తవారికి ఇస్తే ఓటమి తప్పదు..!

– సి.బెళగల్ జడ్పీటీసీ సభ్యులు గిరిజోన్



**సి.బెళగల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త ః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుపరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజలంతా వైసీపీకి బాసటగా నిలుస్తున్నారని, వైసీపీకి వస్తున్న ప్రజాదరాభిమానాలతో వచ్చే ఎన్నికల్లో వైసీపీ భారీ మేజార్టీతో గెలిచి కోడుమూరు అసెంబ్లీపై హ్యాట్రిక్ సాధించడం ఖాయమని సి.బెళగల్ జడ్పీటీసీ సభ్యులు గిరిజోన్ అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపిటీసీలు, పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు గిరిజోన్ మాట్లాడారు. కోడుమూరు వైసీపీ అసెంబ్లీ ఇంచార్జుగా నియమించబడ్డ ఆదిమూలపు సతీష్ ఇక్కడి ప్రజలకు గానీ, వైసీపీ పార్టీ శ్రేణులకు గానీ తెలియదన్నారు. వచ్చే ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగనున్నాయని, ఇలాంటి పరిస్థితులను వైసీపీ అధిష్టానం మరో మారు ఆలోచించాలని, మరో మారు సిట్టింగ్‌కుకే అవకాశం కల్పిస్తే ఇక్కడ ప్రత్యర్థి టీడీపీ పార్టీని ఓడించగలగుతామని, లేదంటా వచ్చే ఎన్నికలకు ఆదిమూలపు సతీష్‌కే వైసీపీ టిక్కెట్ ఇస్తే ఇక్కడ ఓటమి తప్పదన్నారు. ప్రస్తుతం కోడుమూరు నియోజకవర్గంలోని ఆయా గ్రామాలల్లో పర్యటిస్తు న్న ఆదిమూలపు సతీష్‌కు ఎక్కడా కూడా ప్రజాధరణలు లభించడం లేదన్నారు. ఇలాంటి వ్యక్తి పార్టీలోని అందరినీ ఎలా కలుపుకుపోతారని ప్రశ్నించారు. ఇటీవల సి.బెళగల్ మండలం పోల్‌కల్ గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు తనకు కానీ మండలంలోని ఎంపిటీసీలకు కానీ ఎలాంటి పిలుపు లేదన్నారు. ఇంకా ఎన్నికల్లోకి వెళ్లలేక పోయినా అప్పుడే వైసీపీ ఇంచార్జు ఒక గ్రూపులోని శ్రేణులకే పిలుపు ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి వారికి ఎమ్మెల్యేనే గుర్తుకు రాకపోతే తమను ఎలా పార్టీలో ఇనుమడింపజేస్తారని ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ అధ్వర్యంలో సిపిఆర్ ఫస్ట్‌ఎయిడ్‌పై శిక్షణ

**మహానంది, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాల యందు నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ వారి అధ్వర్యంలో సిపిఆర్ ఫస్ట్‌ఎయిడ్‌పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటి చైర్మన్ దస్తగిరి పర్ల అధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించారు. తిరుపతిలో గత మూడురోజుల పాటు సిపిర్ మరియు ఫస్ట్‌ఎయిడ్‌పై శిక్షణ పొందిన కందుల హరిప్రియ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం ట్రైనర్ హరిప్రియ మాట్లాడుతూ సిపిఆర్ ఫస్ట్‌ఎయిడ్‌పై పాఠశాల విద్యార్థులకు వివరిస్తు రోడ్డు ప్రమాదంలో గానీ ఎక్కడైనా ఒకవ్యక్తి అకస్మాత్తుగా స్పృహాతప్పిపడిపోయినప్పుడు సిపిఆర్ అవసరం ఉంటుందని, ముందుగా పెషెంట్‌కు గాయాలు అయినాయా లేదా అని పరిశీలించాలని, శ్వాసతీసుకుంటున్నారా లేదా గమనించాలని స్పందించకపోతే పరిశుభ్రమైన స్థలంలో వ్యక్తిని పడుకోబెట్టి సిపిఆర్‌పై అవగాహన ఉండే వారిని సహకరించాలని కోరాలన్నారు. ఒకబొమ్మపై విద్యార్థులతో సిపిఆర్‌ను ఎలా చేయాలో చేయించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సభ్యులు డిఏఫఓ రాజునాయక్, సభ్యులు కందుల అమర్నాద్, ఫాతిమా మేరీ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు అంబమ్మ తదితరులున్నారు.

## మహిళల సంక్షేమమే..జగనన్న ప్రభుత్వ ధ్యేయం..!

**కొత్తపల్లి, పిబ్రవరి14, ప్రభాతవార్త :** మహిళల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం అని నందికొట్కూర్ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి డా.ధార సుధీర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం అవరణంలో ఏపీయం పుల్లయ్య ఆధ్వర్యంలో వైయస్సార్ ఆసరా 4వ విడుత చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నందికొట్కూర్ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి డా.ధార సుధీర్ మాట్లాడుతూ మహిళ సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాదయాత్రలో అక్క, చెల్లమ్మలకు ఇచ్చిన వైయస్సార్ ఆసరా 4వ విడుతలుగా వేయడం జరిగిందన్నారు. అక్క, చెల్లమ్మలు ఆర్థిక అభివృద్ధితో పాటు కుటుంబాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుంటున్నారన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జవహర్ బాబు, జడ్పిటిసి సభ్యులు సోమల సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం రంగా, వైకాపా మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అబ్దుల్ జవార్, మాజి నాగంపల్లి సొసైటి చైర్మన్ ఎం.రామసుబ్బారెడ్డి , సచివాలయ మండల కన్వీనర్ నాగలక్ష్మిరెడ్డి, గువ్వలకుంట్ల ఎంపీటీసీ సోమల ప్రవంతి, ఎర్రమఠం సర్పంచి బాలఎల్లయ్య, వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, వైకాపా నాయకులు నారాయణరెడ్డి, రహంతుల్లా, , రమేష్ బాబు పాల్గొన్నారు.

## గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

**పత్తికొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఏపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని కొండగేరిలో గ్రామీణ బంద్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరేంద్రమోడీ వ్యవసాయం, పరిశ్రమలు, ఘనులు విద్యుత్ అటవీ సంపదలను, రవాణా బ్యాంకులు, ఎల్ఐసి తదితర సంస్థలన్నింటినీ ఆదాని, అంబానీలకు అప్పజెబుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కారన్న, ఉమామహేశ్వరరావు, ఎంకె రవి, ఎంకె శ్రీరాములు, నాగభూషణం, పులి శేఖర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘం నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**దేవనకొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఈ నెల 15న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు పర్యటన దృష్టిలో ఉంచుకుని మెగా డిఎస్సి ద్వారా 26వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలన్న డిమాండ్‌తో ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇస్తారనే సమాచారం మేరకు ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వై మధుబాబు, కె భాస్కర్‌లను దేవనకొండ పోలీసులు బుధవారం ముందస్తుగా అదుపులోకి తీసుకుని స్టేషన్‌లో ఉంచడం జరిగింది. విద్యారంగ, నిరుద్యోగ హక్కులకై పోరాటాలు నిర్వహిస్తే ముందస్తు నోటీసులు ఇచ్చి అదుపులోకి(అక్రమ అరెస్టులు)తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసరావు తీవ్రంగా ఖండించారు.

## ఆలూరు అభివృద్ధికి కృషి చేస్తా..:- నాగరాజు యాదవ్

**ఆలూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఆలూరు అభివృద్ధికి కృషి చేస్తానని ఆలూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్దంగా ఉన్న నాగరాజు యాదవ్ తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు ఫారాన్ని సంబంధిత నాయకులకు అందచేసినట్లు తెలిపారు. రూ.10వేలు దారవత్తు చెల్లించి దరఖాస్తు చేసినట్లు తెలిపారు. గతంలో ఆలూరు ఇంచార్ ్జగా పనిచేశానని అంతకుముందు లోక్‌సత్తా పార్టీ తరుపున పోటీ చేసి అత్యధిక ఓట్లు సాధించానన్నారు. యువకులు రాజకీయాల్లోకి రావాలని రాహుల్‌గాంధీ ఇచ్చిన పిలుపుతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు సిద ్ధంగా ఉన్నానన్నారు. ఆలూరు నియోజకవర్గంలో ప్రతిఒక్కరికి అనుకూ లంగా ఉంటూ అందుబాటులో ఉన్న వ్యక్తినని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే, సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, షర్మిల, రఘువీరారెడ్డి, రేవంత్ రెడ్డిల ఆశీస్సులతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రతి నెల 1వ తేదీన పెన్షనర్లకు పెన్షన్ మంజూరు చేయాలి

:- ఏపి జెఏసి ఆలూరు తాలుక చైర్మన్ మోహన్

**ఆలూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ప్రతి నెల 1వ తేదీన పెన్షనర్లకు పెన్షన్ మంజూరు చేయాలని ఏపి జెఏసి ఆలూరు తాలుక చైర్మన్ మోహన్, ఎన్‌జిఓ కార్యదర్శి బాలకృష్ణలు అన్నారు. బుధవారం జేఏసి పిలుపుమేరకు ఆలూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యం తగదన్నారు. ఉద్యోగులకు వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. నాయకులు కాసీం, రమేష్, శేఖర్, గూండాల నాయక్, రవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ

**చాగలమర్రి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** మండలంలోని నాగళ్లపాడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో న్యాంతుల్లా బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వివిధ రికార్డులను పరిశీలించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ప్రతి రోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం వండిపెట్టాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని లలిత కుమారి, ఉపాధ్యాయుడు దావూద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ ఉపవాస దినాలు ప్రారంభం

**చాగలమర్రి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** చాగలమర్రి మండలంలో క్రైస్తవ ఉపవాస దినాలు క్రైస్తవ సోదరులు ఆయా చర్చిల వద్ద ఉపవాస దినాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దబోధనం సీఎస్ఐ చర్చిలో రెవరెండ్ ఫాదర్ సంపత్‌కుమార్, పద్మ బుధవారం ఉపవాస దినాల ఆవశ్యకతను బోధించారు. ఉపవాస దినాలకు ఆనవాలుగా చర్చికి వచ్చిన వారికి నొసట భస్మంతో శిలువ గుర్తును వేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. లెంత్ అనే పదమునకు చిగురించడం ఉపవాస దినాలల్లో ఆధ్యాత్మిక జీవితంలో అభివృద్ధి సంతరించుకుంటుందన్నారు. ఈ దినాల్లో క్రైస్తవులు ఉపవాసం ఉండి ప్రార్థనల్లో ఎక్కువగా గడపం వల్ల దేవుడి దగ్గర ఉన్నట్లే జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు ప్రార ్థనచేసి అభివృద్ధి చెందాలని ఫాదర్లు సూచించారు. ఈ ప్రార్థనలు స్థానిక చాగలమర్రి, ముత్యాలపాడు, పెద్దవంగలి, తోడేళ్లపల్లె, గొడిగనూరు, మల్లివేముల, మద్దూరు, బ్రాహ్మణపల్లె తదితర గ్రామాల్లో వివిధ ప్రైవేట్ చర్చిల్లో భస్మబుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**చాగలమర్రి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని భారతి విద్యామందిరంలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుల ఆధ్వర్యంలో సరస్వతిదేవికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం ఎంఈవో అనురాధ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రులు తల పిల్లలను పాఠశాల వద్దకు తీసుకువచ్చి పలకల పై అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఎంపిపి వీరభద్రుడు, ఎంఈవోలు పాఠశాల ఆవరణంలో ప్రహరిగోడ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో తోడేళ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, విశ్రాంత హెచ్ఎం మధుసూదనశర్మ, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పోలిశెట్టి, ఉమాదేవి, హెచ్ఎం ప్రసాద్, కమిటీ సభ్యులు చెంచు సుబ్బారావు, సత్యనారాయణ, రాజేష్, నాగేంద్ర కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 14 రోజులు జైలుశిక్ష

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఎస్ జక్రీయ నడిగడ్డ నంద్యాల మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని ట్రాఫిక్ సిఐ ఇస్మాయిల్ తెలిపారు. సదరు వ్యక్తిని అరెస్టుచేసి సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ 14 రోజులు జైలుశిక్ష విధిస్తు ఉత ్తర్వులు జారీచేశారు.

## ఈనెల 16న విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగ మేళా

**నంద్యాల విద్య , ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా పరిధిలోని యూత్ ఫర్ జాబ్స్ అధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు ఈనెల 16న శుక్రవారం ఉదో ్యగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి పి దీప్తి బుధవారం తెలిపారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో జరిగే ఈ ఇంటర్వ్యూలకు ఆసక్తిగల నిరుద్యోగ అభ్యర్థులు రిజిస్టర్ చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రముఖ కంపెనీలలో ఎగ్జిక్యూటివ్, ఫోల్డింగ్ అసిస్టెంటు పోస్టుల కొరకు 19 నుంచి 30 సంవత ్సరాల మధ్య గల అర్హో అభ్యర్థులు ఆసక్తిగల మహిళా, పురుష అభ్యర్థులు పాల్గొనవచ్చు అన్నారు. రిలయన్స్, బిపిసిఎల్, ఎంసిడోనాల్డ్ కంపెనీ, ల్యాండ్‌మార్క్‌గ్రూప్, క్యాంపస్ గ్రూప్, ఏసిటిఫైబర్‌నెట్ కంపెనీలలో ఉద్యోగాలు ఉన్నాయన్నారు. 10, ఇంటర్, డిగ్రీ పాస్ అయిన వారు ఈ ఉద్యోగాలకు అర్హులు, వీరికి నెలకు రూ.12,500 నుంచి రూ.14 వేలు జీతం ఉంటుందన్నారు. ఈఅవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## నూతన ఎస్ఐలు బాధ్యతలు స్వీకరణ



**మంత్రాలయం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం, మాధవరం ఎస్ఐలుగా గోపినాథ్, కృష్ణమూర్తిలు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీల్లో భాగంగా కృష్ణమూర్తి ఆత్మకూరు నుండి మాధవరం స్టేషన్‌కు వచ్చారు. అదేవిధంగా గోపినాథ్ సైతం బదిలీల్లో భాగంగా మంత్రాలయం వచ్చినట్లు తెలిపారు. శాంతి భద్రతలపై గట్టినిఘా ఉంచి నిస్పక్షపాతంగా విధులు నిర్వహిస్తామని ఎస్ఐలు తెలియజేశారు.

## సిపియస్‌ను రద్దు చేసి పాతపించను విదానాన్ని అమలు చేయాలి

**కోవెలకుంట్ల, పిబ్రవరి 14, ప్రభాతవార్త :** రాష్టంలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల కోర్కెల్లో ఒక బాగమైన సిపియస్‌ను రద్దు చేసి పాత పించను విదానమును అమలు చేయాలని ఎపియస్‌జిఓ సంఘం కోవెలకుంట్ల అధ్యక్షులు మునిస్వామి డిమాండు చేశారు. బుదవారము స్థానిక రెవెన్యు కార్యాలయం వద్ద ఎపి ఉద్యోగుల నల్ల బార్ ్జలు దరించి దర్నా చేపట్టారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండుల్లో ఒక బాగమైన సిపియస్‌ను రద్దు చేసి పాత పించను విదానము అమలు చేయాలని కోరారు.

## పాఠశాల హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి

**ఆస్పరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మండలంలోని బిల్లేకల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించని ప్రధానోపాధ్యాయురాలు పరిమళపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ, టిఎన్ఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శులు మసాల రవి, తలారి సిద్దు, రమేష్‌లు డిమాండ్ చేశారు. బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బిల్లేకల్లు జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. తాగడానికి నీరు లేక పొలాల దగ్గర ఉన్నటువంటి బోర్లు దగ్గరకు వెళ్తున్నారన్నారు. అలాగే పిల్లల చేత అనేక పనులు చేయించుకుంటూ బాల కార్మిక చట్టానికి వ్యతిరేకంగా ఆమె పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాలపై విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ప్రశ్నించగా నాకు ఎటువంటి సంబంధం లేదు మీరుఏమైనా చేసుకోండి అని వెటకారంగా మాట్లాడుతుందన్నారు. అలాగే ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది కూడా ఆమెకు వత్తాసు పలుకుతున్నారన్నారు. వెంటనే ఆమెపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు లక్ష్మన్న, షఫీ, చంద్ర, వీరాంజనేయ తదితరులున్నారు.

## దేవాలయాల జీర్ణోద్ధరణకు ముందుకు రావాలి



**ఆదోని, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** నిర్లక్ష్యానికి గురైన దేవాలయాలను జీర్ణోద్ధరణ చేయడం 100కొత్త దేవాలయాలు కట్టడంతో సమానమని, భక్తులు దేవాలయాల జీర్ణోద్ధరణ కొరకు ముందుగా రావాలని శంకరానంద మఠం పీఠాధిపతి సుబ్రమణ్యం స్వామీజీ, కల్లుమఠం పీఠాధిపతి గురుసిద్ద దేవర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ అశ్వర్థ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ మహాగణపతి, సచితమేత నవగ్రహ విగ్రహాలు, ఏకముఖి పంచముఖీ సుబ్రమణ్య స్వామి విగ్రహాలు మరియు శిఖర కళశాల ప్రతిష్టాపన కార్యక్రమం ఆలయ కమిటీ ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పూజ్యస్వామీజీలు మాట్లాడుతూ సమాజ హితం కోసం దేవాలయాల్లో సామూహిక యజ్ఞ, హోమాధి కార్యక్రమాలు నిర్వహించడం సంప్రదాయమన్నారు. ప్రతిఒక్కరు ధర్మం పట్ల అవగాహన కలిగి ధర్మ నిబద్దతతో ముందుకు సాగాలన్నారు. ముందుగా వేకువజామున 4గంటల సమయంలో విగ్రహాల ప్రతిష్టాపన, ప్రాణ ప్రతిష్ట కార ్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజుగౌడ్, గౌరవ అధ్యక్షులు విట్టా సురేంద్రబాబు, పుర ప్రముఖులు ఆదోని ఎమ్మెల్యే తనయుడు మనోజ్‌రెడ్డి, విట్టా సతీష్, సుగురప్ప, సోమశేఖర్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు చెన్నబసప్ప, మణికంత, విశ్వనాథ్, తాయి నరేష్, శివ సాయి, సత్య, కోనం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొలనుభారతి క్షేత్రంలో వైభవంగా.. వసంత పంచమి వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి ) :** వసంత పంచమి వేడుకలో అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు.. వసంత పంచమి పుష్కరించుకోని సరస్వతీదేవి అలంకరణలో భక్తాదులకు దర్శనం ఇచ్చిన కొలనుభారతి దేవి అమ్మవారిని ప్రముఖులు దర్శించుకున్నారు. కాకనూరు శ్రీ శారద పీఠాధిపతి శివయోగేంద్ర, సరస్వతి అమ్మవారిని దర్శించుకోని విశేష పూజలు నిర్వహించారు. జూటూరుస్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ మోహన్ కుమార్ పురోహితులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐ నాగభూషణ్ అమ్మవారిని దర్శించుకున్నారు. దాతల సహకారంతో భక్తాదులకు, దేవదాయశాఖ ఆధ్వర్యంలో బోజన వసతులు రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండ కొత్తపల్లి ఎస్ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పటిష్ట భద్రతను చేపట్టారు.

పాలకవర్గం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు.. నందికొట్కూరు నియోజకవర్గంలో వైసిపి ఇంచార్జ్ సమన్వయకర్త దార సుదీర్ కుమార్ ఆధ్వర్యంలో కొలనుభారతి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ముందుగా మండలంలోని వైసిపి నాయకులు జడ్‌పిటిసి సోమ్ల సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సింగారం వెంకటరమణ, వైసిపి మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబరు మహ్మద్‌గౌస్‌లతో పాటు నియోజకవర్గంలోని అధికార పార్టీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమంతోపాటు.. అభివృద్ధికి పెద్దపీట

**(మొదటి పేజీ తరువాయి ) :** అభివృద్ధికి కూడా పెద్దపీట వేయడం జరిగిందని అందులో భాగంగానే కేవలం తమ్మడపల్లె గ్రామంలోనే గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, పలు సీసీ రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించాలనే లక్ష్యంతో అభివృద్ధి కుంటుపడిందని తమకు సంబంధించినటువంటి ఎల్లో మీడియా ద్వారా ప్రచారం చేయడం జరుగుతుందని వాటిని ప్రజలు గమనిస్తున్నారని వచ్చే 2024 ఎన్నికల్లో టీడీపీని భూస్థాపితం చేయడానికి ఆంధ్ర ప్రజలు కంకణం కట్టుకున్నారని చెప్పారు. 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని, బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, తమ్మడపల్లె సర్పంచ్ యెన్నం వెంకట్రామిరెడ్డి, విజయపాలడైరీ సహకార సంఘం డైరెక్టర్ రామలక్ష్మమ్మ, మధు, మాజీ సర్పంచ్ గోపాల్, వెంకట సుబ్బారెడ్డి, శ్రీను, వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్, బనగానపల్లె మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, వ్యవసాయశాఖ సిబ్బంది, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బిల్లుల చెల్లింపులో అపోహలు పెట్టుకోవద్దు



**చాగలమర్రి, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** జగనన్న లేఔట్లల్లో చేపట్టిన గృహ నిర్మాణాల బిల్లుల చెల్లింపు పై లబ్ధిదారులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని జిల్లా హౌసింగ్ పీడీ రామకృష్ణ సూచించారు. బుధవారం చాగలమర్రి పట్టణంలోని నారాయణ పల్లె రస్తాలో గల జగనన్న లేఔట్లల్లో గృహనిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భం గా పీడీ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నాయని నిర్మాణాలు చేపడితే బిల్లులు వస్తాయో రావోనని అపోహలు పెట్టుకోవద్దని లబ్ధిదారులకు సూచించారు. బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం జరగదన్నారు. నియోజకవర్గంలోని జగనన్న లేఔట్లల్లో 9513 గృహాలు మంజూరుకాగా 5177 గృహాలు పూర్తయ్యాయని మరో 2468గృహాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. గృహనిర్మాణాలు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరిగోపాల్, డీఈ నాగరాజు, హౌసింగ్ సిబ్బంది, సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగులపై ప్రభుత్వ మొండివైఖరి వీడాలి



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులపై మొండివైఖరి వీడి పాదయాత్రలో ఉద్యోగులకు ఇచ్చిన హామిలను నేరవేర్చి న్యాయబద్ధంగా ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని ఏపీఎన్‌జిఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరిరెడ్డి, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రాఘవరెడ్డి, ఏపీజేఏసీ తాలుక చైర్మన్ శివరామలింగారెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర జేఏపి పిలుపుమేరకు ఉద్యమ కార్యచరణలో మొదటిరోజు స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపి డిప్యూటి తహాశీల్దార్లు రాజీవ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల డిమాండ్ల మేరకు రాష్ట్ర జేఏసీ ఉద్యమ కార్యచరణ ప్రకటించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరిని సంఘటితంగా పోరాడి మన హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాదయాత్రలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మన ప్రభుత్వం వచ్చిన తరువాత కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసామని, సిపిఎస్‌ను వారంలో రద్దుచేస్తామని తదితర హామిలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తిఅవుతున్నా ఇచ్చిన హామిలు అమలుచేయకపోగా పనిభారం కొత్త కొత్త యాప్‌లతో ఉద్యోగులను టెన్షన్లకు గురిచేస్తుందన్నారు. ఐఎఎస్‌లతో చర్చలు జరుపుతూ ఉద్యోగుల కష్టాలను విస్మరించారని వారు అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. విడతలవారి ఉద్యమ కార్యచరణలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు భారీగా పాల్గొని మన హక్కులను సాధించుకునే వరకు పోరాటం సాగిద్దామని పిలుపునిచ్చారు. 12వ పిఆర్సీలో మధ్యంతర భృతి 30 శాతం చెల్లించాలని పెండింగ్‌లోని 2 డిఏలు విడుదల చేయాలని, లోన్స్, క్లైయిమ్స్, 11వ పిఆర్సీ అరియర్స్, డిఏ అరియర్స్, సరెండర్ లీవ్ బకాయిలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్స్ చెల్లించాలని సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలుచేయాలని పెన్షనర్లకు అడిషనల్ పెన్షన్ మంజూరు చేయాలని తదితర న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసి ఉద్యోగ సంఘాల నుండి శేఖర్, పెన్షన్ సంఘాల ఫైనాన్స్ విభాగం చంద్రశేఖర్‌రెడ్డి, లెక్చరర్స్ రాధ కష్ణ, రామసుబ్బారెడ్డి, ఉద్యోగులు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహాశిల్దార్



**మంత్రాలయం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మంత్రాల యం మండల పరిధిలోని చెట్నహళ్ళి, మాధవరం, మంత్రాలయం, రాంపురం, కాచాపురం, ఖగ్గల్లు, సూగూరు, బూదూరు, వి. తిమ్మాపురం, వగరూరు గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను తహాశిల్దార్ శ్రీధర్‌మూర్తి బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న కనీస వసతులపై అధికారులను ఆరాతీశారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, రవాణా సౌకర్యం, సిసి కెమెరాలు, ఫర్నిచర్ తదితర సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉంటే నివేదిక రూపంలో తమకు తెలియజేయాలన్నారు. వీరివెంట ఆర్ఐ ఆనందు, విఆర్‌ఓలు భీమన్న, నవ్య, శ్వేత, నతానియేలు తదితరులు ఉన్నారు.

## తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం జయంతి



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103వ జన్మదినాన్ని రాయలసీమ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ సుధీర్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య అతి చిన్నవయసులోనే దళిత ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా పదవులను చేపట్టారని ఈ అభ్యుదయ భావాలు కలిగినవాడని నిడారంబ వ్యక్తి, దార్శనికుడని కొనియాడారు. ఈకార్యక్రమానికి రెక్టార్ ప్రొఫెసర్ ఎన్‌టికె నాయక్, సైన్స్ కళాశాల అధ్యక్షుడు ప్రొఫెసర్ కృష్ణారెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కెసికెనాల్ ఆయకట్టుకు ఒక్కతడి
## సాగునీరు అందిస్తే పంటలు చేతికివస్తాయి



**పగిడ్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** కెసికెనాల్ ఆయకట్టు రైతుల సంక్షేమం దృష్టిలో వుంచుకుని ఆయకట్టుకు ఒక్కతడి సాగునీరు అందిస్తే పంటలు చేతికివస్తాయని ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, కో-ఆప్షన్ సభ్యులు అస్లాంభాష అన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి, కో-ఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ కెసి కెనాల్‌కు సాగునీరు నిలిపివేయడంతో కెసిఆయకట్టురైతులు ఆందోళన చెందుతున్నారనీ, సాగునీరు అందించకపోవడంతో పంటలు ఎండిపోయే అవకాశంవుందన్నారు. కావున రైతుల సమస్యను దృష్టిలోవుంచుకుని కెసిఆయకట్టుకు ఒక్కతడిసాగునీరు అందిస్తే పంటలు చేతికివస్తాయనీ ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, కో-ఆప్షన్ సభ్యులు అస్లాంభాష అన్నారు. మండల సర్వసభ్యసమావేశానికి అధికారులు సర్పంచ్‌లు హాజరుకావడంలేదనీ ఎవ్వరుకూడా హాజరుకాకపోతే ఎవ్వరికి చెప్పాలిఎవరు చర్యలు తీసుకుంటారనీ ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అన్నారు. వేసవిని దృష్టిలోవుంచుకుని ముందుజాగ్రత్తగా తాగునీటి సమస్యతలెత్తకుండా తగిన చర్యలుతీసుకోవాలని గడప గడప కార్యక్రమంలో బోర్లు రిపేరు చేయించాలనీ ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు కోరారనీ ఎంపిపి పంచాయతీ కార్యదర్శులకు ఎంపిపి సూచించారు. బోరింగ్‌లు మరమ్మత్తులు చేయించేందుకు మెకానిక్‌లేరనీ, మండలానికి ఒక్కమెకానిక్ కూడా లేడనీ మెకానిక్ వుంటే మరమ్మత్తులు చేపట్టి తాగునీటి సమస్యతలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామనీ పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ముచ్చుమర్రి గ్రామంలో ఇండ్లపై విద్యుత్‌తీగలు వేలాడటంతో ప్రాణాంతకంగా మారాయనీ వాటిని తొలగించాలనీ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాధితులు వినతిపత్రం సమర్పించారనీ వాటిని తొలగించాలనీ ఎంపిపి అన్నారు. స్పందించిన ట్రాన్‌కో ఎఈ క్రాంతి కుమార్ మాట్లాడుతూ తొలగించడానికి ఎస్టిమేషన్ వేసి పంపామనీ నిధులు రాగానే మిద్దెలపై వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగిస్తామనీ సమాధానం ఇచ్చారు. పగిడ్యాల మెయిన్ ప్రాథమిక పాఠశాల(సంతమార్కెట్‌వద్దవున్న) పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంవల్ల విద్యార్థులకు ప్రమాదకరంగా వుందనీ మండల విద్యాధికారి పి.సుభాన్ అన్నారు. జిల్లా స్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారులకు ఎన్నోమార్లు తొలగించమనీ వినతిపత్రాలు సమర్పించినా ఫలితంలేదనీ, విద్యార్థులకు ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యతవహిస్తారనీ ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలనీ మండల విద్యాధికారి పి.సుభాన్ తెలిపారు. సర్పంచ్ పెరుమాల శేషన్న స్పందించి సమస్యను పరిష్కరిస్తామనీ అన్నారు. మండల సర్వసభ్యసమావేశంలో సభదృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకుతగిన చర్యలుతీసుకుంటామనీ మండల అభివృద్ధి అధికారి కవిరాజు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఎఈ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహాశీల్దార్ రవికుమార్, మండల వ్యవసాయఅధికారి జ్యోతికుమార్, వైద్యాధికారులు డాక్టర్ మోహన్, డాక్టర్ క్రిష్ణమూర్తి, ఎపిఓ మద్దిలేటి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ, ఎంపిటిసిలు జయంతి, గోపాల్, మిద్దె స్వాములు, సర్పంచ్‌లు పెరుమాల శేషన్న, పిట్టల శేషమ్మ, పంచాయతీ కార్యదర్శులు ఉపేంద్రారెడ్డి, శమతయశోధర, వెంకటేష్, సంబందితాధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుక



**మద్దికెర, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరవలి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల నందు సరస్వతి దేవాలయం ఆలయ నిర్మాణకర్త హనుమంతరావు భార్య శారద దేవాలయంలో కొలువైన సరస్వతి దేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వసంత పంచమి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఏటా వసంత పంచమి వేడుకను ఇక్కడ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వసంత పంచమి రోజున మండలంలో ఎక్కడ కనివినీ ఎరుగని విధంగా గ్రామంలో ఉన్నటువంటి పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతి ఏడాది అక్షరాభ్యాసం నేర్చుకునే పిల్లల సంఖ్య పెరుగుతూ వస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని చూడడానికి గ్రామంలోని ప్రజలు పెద్దఎత్తున తరలివరావడం జరిగింది. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

### ఇండియన్ సొసైటీ ఆఫ్ లేబర్ ఎకనామిక్స్(ఐఎస్ఎల్ఈ)
## 64వ వార్షిక కాన్ఫరెన్స్‌కు బండారి ధనుంజయ ఎంపిక



**దేవనకొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** కడపలోని యోగివేమన యూనివర్సిటీ నందు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగం నుంచి పొట్లపాడు గ్రామానికి చెందిన బండారు ధనుంజయను ఎంపిక చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామానికి చెందిన బండారు ధనుంజయ కడపలోని యోగి వేమన యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగంలో తమ గురువు అయిన ప్రొఫెసర్ శ్రీనివాసులు బైనేని వద్ద భారతదేశంలోని 'గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పెరుగుదల' అనే అంశంపై పిహెచ్‌డి(పరిశోధన) చేస్తున్నారని పేర్కొన్నారు. అయితే 2024 మార్చి 29నుంచి 31వరకు హైదరాబాద్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగం ఆద్వర్యంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ లేబర్ ఎకనామిక్స్(ఐఎస్ఎల్ఈ) 64వ వార్షిక కాన్ఫరెన్స్ జరుగనుందని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో దేశ విదేశాల నుంచి ప్రొఫెసర్లు, ఎకనామిస్టులు, మేధావులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో బండారి ధనుంజయ భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాల పెరుగుదల అనే అంశంపై ఉపన్యసిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి కడపలోని వైవియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగం నుండి తనను ఎంపిక చేయడం గర్వించదగ్గ విషయమని బండారి ధనుంజయ తెలిపారు. తనకు సహకరిస్తున్న తన గురువు అయిన ప్రొఫెసర్ శ్రీనివాసులు బైనేనికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 16న జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ జయప్రదం చేయాలి



**హొళగుంద, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 16వ తేదీన కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రంగన్నలు పిలుపునిచ్చారు. బుధవారం హొళగుందలోని స్థానిక బస్టాండ్ సమీపాన రైస్‌మిల్ నందు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో రైతన్నలు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కనీసం రూ.26వేలు నిర్ణయించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాలపరిమితి ముగిసిన అన్ని షెడ్యూల్ పరిశ్రమలకు వెంటనే జీఓలను మంజూరు చేయాలన్నారు. 2021లో విడుదల చేసిన ఐదు కనీస వేతనాలకు గెజిట్ చేసి అమలు చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర, ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నూతన జాతీయ విద్యావిధానం 2022చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని లేనియడల రాబోయే ఎన్నికల్లో కేంద్రప్రభుత్వాన్ని గద్దె దింపడానికి రైతులు, ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో రైతుసంఘం నాయకుడు కృష్ణ, సిపిఎం సీనియర్ నాయకుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, సిపిఐ, సిపిఎం రైతు సంఘం నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన ఉద్యోగులు



**నందికొట్కూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీఈ పిలుపు మేరకు నందికొట్కూరు ఏజేసి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయిన ఉద్యోగులు భోజన విరామ సమయంలో తహాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి తహాసిల్దార్ దామోదర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసి చైర్మన్ రాముడు, కార్యదర్శి సత్యనారాయణ, యుటియఫ్ సుధాఆకర్, డి.టి.యఫఫ్.ఆంజినేయులు, పెన్స్‌నర్స్ అధ్యక్షులు నారాయణ, ఐ.సి.డి.ఎస్.సూపర్‌వైజర్ వరలక్ష్మి మాట్లాడుతు 12వ పి.ఆర్.సి.లో మధ్యంతర బృతి, 30శాతం తక్షణమే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న రెండు కొత్త డిఏలు వెంటనే విడుదల చేయాలి, సిపిఎస్, జిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలి అంటూ పలు సమస్యల సాధన కోసం దశల వారిగా ఆంధోళనలు చేపడుతామని వారు తెలిపారు. ఎన్.జి.ఓ.సంఘం నాయకులు చెంచన్న, మదన్, రాజశేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శం కీ.శే దామోదరం సంజీవయ్య..



**ఆలూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి కీ.శే దామోదరం సంజీవయ్య సేవలు దేశానికే ఆదర్శమని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది అన్నారు. బుధవారం పట్టణంలోని వాసవి కళ్యాణమండపం నందు దామోదరం సంజీవయ్య 103వ జయంతి వేడుకలను మాలమహానాడు సంఘం ఆద్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ముందుగా సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుడిసె మహానంది మాట్లాడుతూ రాజకీయ నాయకులు అందరిని ఆశ్చర్యానికి గురి చేసి తన జీవితాన్ని ఆదర్శంగా తీసుకునే విధంగా బ్రతికిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అన్నారు. నిజాయితీకి మారుపేరు దామోదరం సంజీవయ్య అన్నారు. ఆరోజుల్లోనే ప్రజా సంక్షేమం కోసం వితంతు, వికలాంగుల పెన్షన్, కార్మికుల కోసం ఈఎస్ఐ, పిఎఫ్, ఆసుపత్రుల్లో సౌకర్యాలు మరియు ఏసిబి యాక్టివ్, రైతుల కోసం గాజులదిన్నె ప్రాజెక్టు ఎన్నో ప్రజా సంక్షేమం పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి దామోదరం సంజీవయ్య అన్నారు. నేటి యువతరం ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు అత్తిబెళగల్ లక్ష్మీనారాయణ, పెద్దగోనెహాల్ వెంకట్రాముడు, చిన్నహోతూరు భరత్, ఈరన్న, మల్లికార్జున, గాదిలింగప్ప, గోవిందు, లక్ష్మన్న, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ ఇంస్పెక్టరుకు త్రైతాగ్రంధము అందించిన భక్తులు



**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** సర్కిల్ ఇంస్పెక్టరు జయచంద్రకు త్రైతాగ్రంధము అ స్వామి భక్తులు యు.జనార్దన్ ఏ రామసుబ్బారెడ్డిలు అందించారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ త్రిమత ఏకైక గురువు త్రైత సిద్ధాంత అదికర్త శ్రీశ్రీశ్రీ అచార్య ప్రబోదానంద యోగీశ్వరుల దివ్య అశీస్సులతో ఈ త్రైతా సిద్ధాంత ం ప్రబోదానంద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదికకు చెందిన కోవెలకుంట్ల కమిటి సభ్యులందరము కలిసి సిఐకి గ్రందాన్ని అందించామని చెప్పారు.

## ఆర్ బుక్కాపురంలో వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

– స్వామిఅమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు



**బేతంచెర్ల, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ బుక్కాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారాముల ఆలయంలో బుధవారం సీతారాముల విగ్రహాలను వేదపండితులు మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా ప్రతిష్ఠించారు. భక్తులు వివిధ రూపాల్లో స్వామి అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. అలాగే తెలుగుదేశం, వైఎస్సార్‌సీపీ నాయకులు, పలువురు ప్రముఖులు స్వామిఅమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది. ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, రాష్ట్ర గిడ్డంగులశాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి, మునేశ్వరరెడ్డి, డోన్ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, బీసీసెల్ నాయకుడు లక్ష్మన్న, సర్పంచ్ తలారి నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, పలువురు నాయకులు, ప్రజలు దర్శించుకోవడం జరిగింది.

## సరస్వతి నమస్తుభ్యం..

:-సరస్వతి సరా వ్వంతర్యామి..ఘనంగా శ్రీపంచమి..



**కోసిగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** సరస్వతి నమస్తుభ్యం..వరదే కామరూపిణి అంటూ విద్యార్థులు సరస్వతికి పూజలు చేసారు..బుధవారం స్థానిక జెబియం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాజమౌళి అధ్యక్షతన శ్రీ పంచమి వేడుకలను పాఠశాల విద్యార్థులు ఘనంగా చేసుకున్నారు. ముందుగా పాఠశాలలో సరస్వతి చిత్ర పటానికి పూల మాలలు వేసి అక్షరాలు నేర్పించే బాధ్యతను సరస్వతి దేవి తీసుకోవాలని విద్యార్థులు వేడుకున్నారు.. ఈ సందర్భంగా హెచ్ఎం రాజమౌళి మాట్లాడుతూ వసంత పంచమి లేదా శ్రీపంచమి అనేది సరస్వతి దేవి పుట్టిన రోజున్నారు.. ముఖ్యంగా వసంత పంచమి హిందూ వసంతోత్సవంగా జరుపుతారన్నారు..అనేక మంది గౌరవించే దేవత సరస్వతి అని కళలు, సంగీతం నేర్చుకునే వారు ఈ రోజున వసంత పుష్పాలతో జరుపుకుంటారని తెలిపారు.. హిందూ క్యాలెండర్ ప్రకారం ఈ వసంత పంచమి జనవరి లేదా ఫిబ్రవరి చివరిలో సాధారణంగా వచ్చే మాసం అన్నారు..ఈ మాసంలోని ప్రకాశవంతమైన ఐదవ రోజున వసంత పంచమి జరుపుకుంటారని వివరించారు.. ఇది వసంత కాలంగా పరిగణించబడుతుందని, నలభై రోజుల తరువాత హోళీకా భోగి మంటలు ప్రారంభమయ్యేందుకు గుర్తుగా ఈ వసంత పంచమి చేసుకుంటారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పరామర్శ



**మద్దికెర, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బసినేపల్లి గ్రామం నందు కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడినటువంటి వైసిపి కార్యకర్త గిరక మనోహర్‌ను నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి బుధవారం ఆ గ్రామానికి వెళ్లి వారి స్వగృహం నందు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆరోగ్యంగా జీవించాలని..ఆనందంగా ఉండాలని అన్నారు. గిరక మనోహర్ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో మండల జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి, భద్రయ్య, గంపల వెంకటేష్, మద్దికెర పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి అందరం
## కలిసికట్టుగా కృషిచేద్దాం - కడప అర్జేడి



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాలో విద్యాభివద్ధికి అందరం కలిసికట్టుగా కృషిచేసి రాష్ట్రంలో ప్రథమస్థానం సంపాదించుకునేందుకు శక్తివంచన లేకుండా కృషిచేయాల్సిన అవసరం ఉందని కడప పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు వై రాఘవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎస్టీయు జిల్లా నాయకులు అజామ్ బేగ్, రామచంద్రారెడ్డి, రాఘవయ్య, సుధాకర్ గుప్తా, శ్రీనివాసులు కలిసి మాట్లాడారు. ఇటీవల పదోన్నతి పొందిన ఆర్జేడి రాఘవరెడ్డితోపాటు డిఈఓ అనురాధను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలని విద్యాకమిటీ చైర్మన్ వినతిపత్రం ఇచ్చారు. స్పందించిన ఆర్జేడి ఆ పాఠశాలను హైస్కూల్‌గా మారుస్తూ ఉత్తర్వులు జారీచేశారు. మిగిలిన సమస్యలు కూడ పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా
## సాగుతున్న జగనన్న పాలన

:- మాజీ మంత్రి ఎస్‌వి సుబ్బారెడ్డి కూతురు ఎస్ నాగరత్నమ్మ



**పత్తికొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగనన్న పాలన ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతుందని పత్తికొండ మాజీ మంత్రి ఎస్‌వి సుబ్బారెడ్డి కూతురు ఎస్ నాగరత్నం అన్నారు. మాజీ ఎంపిపి ఎస్ నాగరత్నమ్మ, కెడిసిసి బ్యాంక్ జిల్లా మాజీ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డిల స్వగృహం నందు బుధవారం ఈ నెల 18న అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలో నిర్వహించే సిద్ధం కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ ప్రజలు సిద్ధం కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. సిఎం జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో చేపట్టే సంక్షేమ పథకాల గురించి, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్ష కౌరవ సేనను ఎలా ఎదుర్కోవాలో, మోసపూరితమైనటువంటి మాటలు చెబుతున్న ప్రతిపక్ష నాయకుల విధానాల గురించి సభలో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రా కదలిరా కార్యక్రమం ద్వారా తెదేపా అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ సోమశేఖర్, హోసూరు చంద్రన్న, కాంట్రాక్టర్ పాలభాషా, శ్రీకాంత్‌రెడ్డి, టైలర్ రంగన్న, హోటల్ మల్లికార్జునస్వామి, బండి మస్తాన్, కాలాస్తి సుంకన్న, వార్డుమెంబర్ షేక్షావలి, కొండగేరి కర్రిలింగన్న, పందికోన మల్లి, ఎమ్మెస్ మధు తదితరులు పాల్గొన్నారు.

## 19న మండల సర్వసభ్య సమావేశం



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఈనెల 19వ తేదిన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు కొలిమిగుండ్ల ఎంపిడివో సాయికృష్ణ బుధవారం వెల్లడించారు. ఎంపిపి నాగవేణి అధ్యక్షతన ఈ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలని వెల్లడించారు. మండలంలోని వివిధశాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలతో మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలన్నారు.

## జిల్లా వాసులకు
## ఆధునిక వైద్యచికిత్సలు అందుబాటులో



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** జిల్లా ఏర్పడిన తరువాత నంద్యాల్లో ప్రజలకు ఆధునిక వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయని ఐఎంఏ రాష్ట్రశాఖ అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్‌టిఆర్ షాధిఖాన సమీపంలో ఎస్‌విఎస్ ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించారు. డా.శ్రీనివాస్, డా.శశికిరణ్‌ల అధ్వర్యంలో ఈ ఆసుపత్రిని నిర్మించారు. కొన్ని సంవత్సరాలుగా పట్టణంలో విశేషమైన వైద్యసేవలు అందిస్తున్నారు. అన్ని వసతులతో ప్రారంభించిన ఈ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అతితక్కువ వ్యయంతో అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నూతన పరికరాలను కూడ అమర్చామన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు వసుధరాణి, ఫనిల్‌కుమార్, కల్పనారెడ్డి, లక్ష్మీసౌజన్య, అరుణ కుమారి, శైలజా, సునీత తదితర వైద్యులు పాల్గొన్నారు.

## మాదాసి-మాదారి కురువలు ఐక్యతతో ఉండాలి

:- మొలగవల్లి శశికళ కృష్ణమోహన్



**హొళగుంద, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మాదాసి-మాదారి కురువలంతా ఐక్యతతో ఉండాలని మొలగవల్లి శశికళ కృష్ణమోహన్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన హొళగుందలోని మాదాసి-మాదారి కురువ గౌరవ అధ్యక్షులు కాళిక ప్రసాద్ అన్న కుమారుడు మల్లయ్య నూతన గృహప్రవేశానికి శశికళ కృష్ణమోహన్‌లను ఆహ్వానించారు. ఈ సందర్భంగా శశికళ కృష్ణమోహన్‌లను కాళికా ప్రసాద్ శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురువలంతా కలిసికట్టుగా ఉండాలన్నారు. కురువలు తమ పిల్లలను బాగా చదివించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో కురువలంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. అలాగే అన్ని రాజకీయ పార్టీలు ఆలూరు నియోజకవర్గంలో కురువలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసి-మాదారి కురువ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జప్ప, డిసి బొజ్జన్న, గజ్జహళ్లి పూజారి సానప్ప, డాక్టర్ రామాంజనేయులు తదితరులున్నారు.

# దామోదరం సంజీవయ్య సేవలు ఆదర్శనీయం - కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవలు ఎంతో ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. బుధవారం దామోదరం సంజీవయ్య 103వ జయంతి సందర్భంగా నంద్యాల చెక్ పోస్ట్ కూడలి వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, నగర మేయర్ బివై.రామయ్య, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి ఆశాజ్యోతి, స్ఫూర్తిప్రదాత అయిన దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా, పెద్దపాడు గ్రామంలో 1921వ సంవత్సరం ఫిబ్రవరి 14వ తేదీన జన్మించడం జరిగిందన్నారు. నిరుపేద, దళిత కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య. నిరాడంబరత, నిజాయితీ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. 1960వ సంవత్సరం జనవరి 10వ తేదీన ఆంధ్ర రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య ఎన్నికయ్యారన్నారు. ప్రభుత్వ హయాంలో వివిధ హోదాలలో కేంద్ర మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా ఆయన విశిష్ట సేవలను అందించారన్నారు. 38 సంవత్సరాల పిన్న వయసులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఘనత దామోదర సంజీవయ్యకు దక్కుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం దామోదరం సంజీవయ్య 103వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన 103 కేజీల కేక్‌ను జిల్లా కలెక్టర్, నగర మేయర్, వివిధ దళిత సంఘాల నాయకులు కట్ చేశారు. సమావేశంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, సాంఘిక సంక్షేమశాఖ జెడి రంగలక్ష్మీదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ కుమార్, దళిత నాయకులు సిహెచ్.మద్దయ్య, సోమసుందరం, వేల్పుల జ్యోతి, సోగరాజు మునయ్య, వివిధ దళిత సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొని దామోదరం సంజీవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించ్చారు.

## జాతీయ రహదారి భూసేకరణ పరిహార చెల్లింపుకు చర్యలు తీసుకోండి

-జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు



**నంద్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** జాతీయ రహదారులు, 340సి, 340బి, 167కే లకు సంబంధించి భూసేకరణ జరిగి అవార్డు ఎంక్వయిరీ పూర్తియిన వాటికి పరిహారం చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో జాతీయ రహదారులు, భూసేకరణ పరిహార చెల్లింపు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జాతీయ రహదారి 340సి నుండి దోర్నాల వరకు, జూపాడుబంగ్లా, పాములపాడు, నందికొట్కూరు, ఆత్మకూరు మండలాల మీదుగా వెళ్లె 220.6819 హెక్టార్ల భూసేకరణ పూర్తయి సంబంధిత రైతులకు పరిహారం చెలి ౦చామని పెండింగ్‌లో ఉన్న పరిహారం చెల్లింపుకు సంబంధిత విచారణ త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టరు సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి 167కె (నంద్యాల నుండి జమ్ములమడుగు వరకు)నంద్యాల, గోస్పాడు, దొర్నిపాడు, కోవెలకుంట్ల, ఉయ్యలవాడ, సంజామల మీదుగా వెళ్లె రహదారికి సంబంధించి 187.9493 హక్టార్ల భూములకు అవార్డు ఎంక్వరీ పూర్తి అయిందని ఇంకా రావాల్సి న రిపోర్టులు త్వరగా తెప్పించుకొని అవార్డు లు పాస్ చేయాల్సి ందిగా జాతీయ రహదారుల అధికారులను అదేశించారు. అలాగే కల్వకుర్తి నుండి నంద్యాల వరకు కొత్తపల్లె, ఆత్మకూరు, వెలుగోడు, బండిఆత్మకూరు, నంద్యాల మండలాల మీదుగా వెళ్లె 251.03 హెక్టార్ల భూసేకరణ పూర్తయి పెండింగ్‌లో ఉన్నర పరిహారానికి సంబంధించిన విచారణ త్వరగా పూర్తిచేయాలని కార్యనిర్వాహణ అధికారిని అదేశించారు. జాతీయ రహదారి 340బి (సోమయాజులపల్లె నుండి డోన్ వరకు ) బేతంచెర్ల మరియు డోన్ మండలాల మీదుగా వెళ్లె 54.08 హెక్టార్ల భూసేకరణ పూర్తయి పెండింగ్‌లో ఉన్న పరిహారానికి సంబంధించి విచారణ త్వరితగతిన పూర్తిచేయాలని కార్యనిర్వాహణ అధికారిని కలెక్టరు అదేశించారు. ఈసమావేశంలో జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టరు గోవర్ధన్‌రెడ్డి, ఏపీఆర్టీసి కార్యనిర్వాహణ అధికారి శంకర్‌రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీధర్‌రెడ్డి, ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ అధికారి సుభోద్, నేషనల్ హైవే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత వైయస్ఆర్ పార్టీకి వెన్నముక

- రాష్ట్రంలో సుపరిపాలన - ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 14, ప్రభావార్తః** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులపై నంద్యాల నియోజకవర్గం సేవా సమితి యువత ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమని ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి తెలిపారు. బుధవారం 10వ వార్డులోని 150మంది యువకులు కౌన్సిలర్ మజీద్, వైసీపీ నాయకులు అర్ల వెంటకస్వామి, గట్టాల్‌నగర్ ఖాద్రి అధ్వర్యంలో వీరందరు వైసీపీ కండువాలు కప్పుకున్నారు. వైసీపీ పార్టీ యువత వెన్నముక లాంటివారని రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జగనన్న చేస్తున్న సుపరిపాలన అభివృద్ధి సంక్షేమం ఆకట్టుకున్నాయని రాష్ట్ర, దేశ భవిష్యత్తు యువతమీద అధారపడి ఉందని, యువతలో చైతన్యం రావడం సంతోషంగా ఉందన్నారు. ఇంత పెద్ద ఎత్తున పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. శిల్పా కుటుంబంలో వీరంతా సభ్యులుగా ఉండడం ఒకే కుటుంబంగా కలిసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. జగనన్నపై శిల్పా కుటుంబంపై నమ్మకంతో వచ్చిన యువతను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో యువత సత్తా ఏమిటో చూపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జాఫర్, ఇలియాస్, ఫైరోజ్, సలీం, అఫ్రోజ్, మున్సర్, ఫరూక్, కరిముల్లా, జమాల్, మాబాషా, అక్బర్, జాఫర్, ఖాజ, ఇఫ్రాన్, సయ్యదుల్లా బాషా, హబీబ్, ఇమ్రాన్‌లు పాల్గొన్నారు

## చదివిద్దాం ప్రొత్సహిద్దాం

-ప్రైవేట్ స్కూల్స్‌లో 1వ తరగతి నుంచి ఉచిత ప్రవేశాలకు నోటిఫికేషన్

- విద్యాహక్కు చట్టం ప్రకారం ఈనెల నుంచి ధరఖాస్తులు



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూల్స్‌లో 1వ తరగతి నుంచి విద్యాహక్కు చట్టం ప్రకారం వచ్చే ఏడాదివిద్యాసంవత ్సరానికి గాను ఉచితంగా పాఠశాలల్లో ప్రవేశం పొందడానికి సమగ్రశిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ ఉత్తర్వుల మేరకు ప్రైవేట్ పాఠశాలల్లో 2024-25 విద్యాసంవత ్సరం విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ఉచిత అడ్మిషన్ల కోసం అయా సచివాలయాల ద్వారా అడ్మిషన్లు చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న అనాథలు, హెచ్ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతులు, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, ఓబిసి వర్గాల వారికి రాష్ట్రంలోని వారి నివాస సమీప ప్రాంతాల్లో సిబిఎస్ఈ, ఐబి కోర్సు, ఐసిఎస్ఈ, స్టేట్ సిలబస్ బోధిస్తున్న అన్ని ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో ఉచితంగా 1వ తరగతిలో ప్రవేశం లభిస్తుంది. ఈవర్గాలకు చెందిన పిల్లల కోసం 25 శాతం కోటా కింద ప్రవేశానికి అర్హులు, విద్యార్థులు అన్‌లైన్ ద్వారా వివరాలను రిజిష్టర్ చేసుకోవాలి అర్హులైన వారికి లాటరీ ద్వారా సీట్లు కేటాయింపు జరుగుతుంది.ఎంపికైన విద్యార్థుల జాబితా వివరాలను పాఠశాలల్లో, ఎంఈఓ కార్యాలయల్లో చుసుకోవచ్చు చిరునామ ధృవీకరణ కోసం తల్లిదండ్రుల అధార్‌కార్డు, ఓటర్ కార్డు, రేషన్‌కార్డు, జాబ్‌కార్డు, పాస్‌పోర్టు, జనన ధృవీకరణ పత్రాలను సమర్పించవచ్చన్నారు. ఏమైనా ఇబ్బదులు వివరాలు ఉంటే ఈ టోల్‌ఫ్రీ నం.18004258599కి ఫిర్యాదు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

## అభ్యంతరాలు ఉంటే ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని మారుస్తాం - జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు



**నంద్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఓట్ల లెక్కింపు కేంద్రంపై రాజకీయపార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తే మారుస్తామని నంద్యాల జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుదవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఓట్ల లెక్కింపు కేంద్రాలు, ఓటర్ల జాబితా, స్ట్రాంగ్ రూంల నిర్వహణ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో జరిగిన సమావేశంలో రాజకీయ పార్టీలు ఆర్‌జీఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రంపై అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో రద్దు చేస్తున్నామని తెలిపారు. ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల, శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలల్లో ఓట్ల లెక్కింపుకు అనుకూలంగా ఉన్నాయని వీటిపై కూడా ఆక్షేపణలు వ్యక్తంచేస్తే కర్నూలు జిల్లాలోని రాయలసీమ యూనివర్శిటీలో ఓట్ల లెక్కింపు కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితాలో ఫారం 6,8 ద్వారా కొత్తగా నమోదు, సవరణలు చేపడుతున్నామని, అలాగే ఓట్ల తొలగింపుకు సంబంధించి నివేదికలు కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో డీఆర్ఓ ఎ.పద్మజతోపాటు భాజపా తరుపున అభిరుచి మధు, కాంగ్రెస్ తరుపున సయ్యద్ రియాజ్‌బాషా, టీడీపీ తరుపున శివరామిరెడ్డి, ఈఆర్ఓలు, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

## గోస్పాడులో రూ.6.22 కోట్లతో అభివద్ధి పనులు



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః** నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండల పరిధిలోని గోస్పాడు చింతకుంట్ల, జూలేపల్లె, నెహ్రూనగర్ పసురపాడు, తేళ్ళపూరి గ్రామాల్లో బుధవారం రూ.6.22 కోట్ల 9 వ్యవసాయ సహకార సంఘం బహుల ప్రయోజ నసౌకర్యాల గోడౌన్‌లను, గోస్పాడు లో రూ.35 లక్షలతో సచివాలయం, రూ.47 లక్షలతో స్త్రీశక్తి భవన్‌లను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్‌చైర్మన్ పిపి నాగిరెడ్డి, వైసీపీ నాయకులు ప్రహ్లాదరెడ్డి, ఎపీఎస్‌పిడిసిఎల్ డా.శశికళారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వ ర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారం భించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘం 9 గోడౌన్‌లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రైతులు పండించిన పంట దిగుబడులు నిల్వచేసుకోవడానికి అయా గ్రామాల్లో గోడౌన్‌ల సౌకర్యం ఉండడం ప్రయోజనకరంగా

## బైలుప్పల,గంజహళ్లి గ్రామాల్లో పర్యటించిన - డాక్టర్ మాచాని సోమనాథ్



**గోనెగండ్ల ఫబ్రవరి 14 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల పరిధిలోని బైలుప్పల,గంజహళ్లి గ్రామాల్లో బుధవారం పలు కార్యక్రమలలో డాక్టర్ మాచాని సోమనాథ్ పాల్గొన్నారు.గంజహళ్లి గ్రామంలో టీడీపీ నాయకులు రంగారెడ్డి,పెద్ద లక్ష్మన్న,మాజీ సర్పంచ్‌లు పెద్దయ్య,మా దన్న,మాజీ ఎంపీటీసీ గంజలయ్య,సుధాకర్,నరసింహుడు లను డాక్టర్ మాచాని సోమనాథ్,మాజీ ఎంపీపీ కేవీ కృష్ణారెడ్డి కలిశారు.ఈ సందర్భంగా డాక్టర్ మాచాని సోమనాథ్ మాట్లాడుతూ టీడీపీ బీసీ సామాజిక వర్గానికి ఎమ్మెల్యే టికెట్ వస్తే నేను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.కావున మీరందరూ నాకు సహకరించాలని టీడీపీ నాయకులను కోరారు.తెలుగుదేశం పార్టీ బాబు షురిటీ-భవిష్యత్ గ్యారంటీ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు గురి ంచి ప్రజలకు వివరించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఉంటాయిని అన్నారు.రాష్ట్రం అభివృద్ధి బాట పడుతుందని అన్నారు.అనంతరం గంజహళ్లి శ్రీశ్రీశ్రీ బడేసాహెబ్‌స్వామికి ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించుకున్నారు.అనంతరం బైలుప్పల గ్రామంలో డాక్టర్ మాచాని సోమనాథ్‌ను టీడీపీ నాయకులు లక్ష్మినారాయణ ఘనస్వాగతం పలికారు.అనంతరం చెన్నకేశవస్వామి దర్శనం చేసుకున్నారు.గ్రామంలో పర్యటించారు.టీడీపీ నాయకులతో కలిశారు.వారి మద్దతును కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు వెంకటేశ్వర్‌రెడ్డి,ఆచారి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కార వేదిక సర్వసభ్య సమావేశం



**ఆవుకు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ఆవుకు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం మండల అభివృద్ధి అధికారి మాల్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా ఆవుకు మండల అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని మొదటగా స్వర్గీయ ఎంపీడిఓ అజామ్‌ఖాన్‌ను స్మరించుకుంటూ 5 నిమిషాలు అధికారులు మౌనం పాటించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అజామ్‌ఖాన్ ఆవుకు మండలంలో 3 సంవత ్సరాలు ఎంపీడిఓగా విధులు నిర్వహించారని అనంతరం కర్నూలు పట్టణానికి బదిలీ అయ్యారని కర్నూ ్నలులో విధులు నిర్వహిస్తు అకస్మాత్తుగా మరణించారని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఈకార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రజావేదిలో తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆవుకు కమ్యూనిటి హెల్త్‌సెంటర్ సూపరింటెండెంట్ డా.అభినయ్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉన్నటువంటి సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు అందించే సేవల గురించి ఆయన తెలియజేశారు. ప్రభుత్వాసుపత్రిలో జనరల్ సర్జన్, అనస్థిషియా, పిడియాట్రిక్, గైనకాలజిస్టు, దంతవైద్యం వీటితో పాటు అనేక సేవలు అందించడం జరుగుతుందని డా.అభినయ్ తెలిపారు. అనంతరం ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మాట్లాడుతూ ఆవుకు మండలంలో నీటి ఎద్దడి కలుగకుండా కొండమీద గ్రామాలపై ప్రతే ్యక శ్రద్ధ చూపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఉప్పలపాడు గ్రామంలో జలజీవన్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అయా అధికారులు వారి శాఖల యొక్క అభివృద్ధి పనులను తెలియజేయడం జరిగింది. ఈసమావేశంలో మండల తహశీల్దార్ పోతుల ప్రసాద్‌బాబు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ కరిముల్లా, ఈఓఆర్డీ రామకష్ణవేణి, వెటర్నరీ డాక్టరు భారతీ, గ్రామ సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించండి..ప్రమాదాలకు దూరంగా ఉండండి - ఎంవీఐ క్రాంతి కుమార్



**బేతంచెర్ల,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:** వాహనాలు నడిపే ప్రతిఒక్కరు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చునని డోన్ ఎంవీఐ క్రాంతికుమార్ అన్నారు.జాతీయ రహదారుల భద్రత మాసోత్స వాల్లో భాగంగా బుధవారం స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాల ఆవరణంలో రోడ్డు ప్రమాదాలు నివారణపై అన్ని రకాల వాహనచోదకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందులో ఎస్ఐ శివశంకర్‌నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతిఒక్కరు పరిమితులకు తగ్గట్లుగా వేగాన్ని పాటించాలని అన్నారు.అలాగే ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు.రోడ్ల పై ఏర్పాటుచేసిన గుర్తులతో కూడిన బోర్డులను పరిశీలిస్తూ వాహనాలను నడపడం ద్వారా అధిక శాతం ప్రమాదాలను నివారించుకోవచ్చునని వారన్నారు.అలాగే బీమాను గురించి వివరించడం జరిగింది.ఈ సమావేశంలో వాహనాల చోదకులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌కు దారి ఇవ్వని వ్యాపారులు



**నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః** నంద్యాల ప్రభుత్వాసుపత్రి వద్ద అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా వ్యాపారస్థులు గొడవలు పడడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆసుపత్రి వద్ద ఫుట్‌పాత్‌ను వ్యాపారులు అక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటూ రోడ్డుకు అడ్డంగా టెంకాయ అంగడి, టిఫన్ సెక్షన్‌లు పెట్టుకొని వ్యాపారాలు సాగిస్తు అంబులెన్స్ వచ్చిన కూడ దారి ఇవ్వకుండా వ్యాపారాలు కొనసాగించుకుంటున్న వ్యాపారులకు ఇంగిత జ్ఞా ానం లేకుండా అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా గొడవ పెట్టుకోవడం విశేషం. సుమారు 15 నిమిషాలపాటు గొడవకు దిగి అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా అటు ప్రయాణికులకు ఇబ్బందులు కలుగజేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంబులెన్స్ సైరన్ వినిపిస్తే ఎంతటి వారైనా సైడ్ ఇస్తారు అలాంటిది నంద్యాల ఆసుపత్రి ఎదుట వ్యాపారులు ఘర్షణ పడుతూ ప్రాణపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని అంబులెన్స్‌లో తీసుకువస్తుండగా దారి ఇవ్వకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇదే ప్రాంతంలో సైడ్ ఇవ్వకపోవడంతో ఆటో డ్రైవర్‌ను చెప్పుతో కొట్టిన మహిళ సంఘటన మరువక ముందే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం షరామాములే అన్నట్లు వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వ్యాపారసులకు లాలుచీ పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి ఎదుట ఉన్న ఫుట్‌పాత్ అక్రమణలు తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## హొళగుంద-మార్లమడికి రోడ్డుకు భూమిపూజ



**హొళగుంద,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** హొళగుంద-మార్లమడికి వరకు దాదాపు 5కి.మీ రోడ్డుకు ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త విరుపాక్షి బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హొళగుంద-మార్లమడికి రోడ్డుకు రూ.5కోట్ల40లక్షలు నిధులు మంజూరయ్యాయని అలాగే సుగుణ కంపెనీ వారు ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దాదాపు 400మీటర్ల సిసిరోడ్డు మరియు బిటి రోడ్డు కూడా ఉంటుందని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల ఆంధ్ర-కర్ణాటక సరిహద్దుల్లో ఇరురాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల సుపరిపాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. అలాగే రైతులు,విద్యార్థులు,మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అభివృద్ధిని చూసి ఓర్వలేక బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెదేపా మేనిఫోస్టును జగనన ్న,కర్ణాటక,తెలంగాణలో ప్రవేశపెట్టి పథకాలను కాపీ కొట్టి మేనిఫెస్టో తయారు చేశారన్నారు. అంతకుముందు మండల వైసిపి నాయకులు ఇంచార్జ్ విరుపాక్షికి బాణసంచా పేలుస్తూ పూలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి తనయుడు ఈసా,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప ్ప,సింగిల్‌విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున,అడ్వైజర్ బోర్డు చైర్మన్ మల్లికార్జున,వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప,వైస్ ఎంపిపి భర్త హనుమప్ప,యువ నాయకులు ఎస్‌కె గిరి,కోకన్వీనర్ రవి,పెద్దగోనెహాల్ సర్పంచ్ వెంకటరెడ్డి, ఇంగళదహాల్ సర్పంచ్ వెంకటరామిరెడ్డి,ఉపసర్పంచ్ భర్త దొడ్డబసప్ప,సర్పంచ్ తనయుడు పంపాపతి,చిన్నహ్యాట మల్లికార్జున,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారామ ఆలయ ప్రతిష్ఠోత్సవాలు



**కొలిమిగుండ్ల,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలం పెట్నికోట గ్రామం ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య దీక్షహోమం,గర్తశోధనం, యంత్రస్థా పనం,విగ్రహ ప్రతిష్ఠ,జ్వాలాదర్శనం, కుష్మాండబలి, పూర్ణా హుతి,మహా మంగళహారతి తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.నూతన ఆలయంలో వందలాది మంది భక్తజన సందోహం మధ్య శ్రీ మహాగణపతి సీతారామలక్ష్మణుల తోపాటు హనుమంతుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు.అంతకు ముందు ప్రత్యేక మండపంలో సాంప్రదాయ పూజలతో కలశప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భజన పోటీ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,భక్తులు,వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.



## భారతీయులకు ఫిబ్రవరి 14 బ్లాక్ డే



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః** భారతీయులందరికి ఫిబ్రవరి 14 బ్లాక్ డే అని భారతదేశ చరిత్రలో అతిపెద్ద ఉగ్రదాడి జరగడం వల్ల దేశంలో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ పరిస్థితులు గుర్తుకువస్తున్నాయని భారతీయ జనతాపార్టీ కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. బుధవారం నగరంలోని 46వ వార్డు రైల్వేస్టేషన్ ఎదురుగా వీరజవాన్ల చిత్రపటానికి క్యాండిల్ వెలిగించి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా నగరూరు మాట్లాడుతూ 300 కేజిల పేలుడు పదార్థాలతో బస్సు ను ఢీకొట్టిన సూసైడ్ బాంబర్ ఢీకొట్టడంతో 40 మంది వీరజవాన్లు అమరులు కావడం బాధకరమన్నారు. దేశ రక్షణ కోసం అమరులైన జవాన్ల త్యాగాలు వృధా కాకూడదన్నారు. అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చా రు. పాకిస్తాన్ జి హాజులు కలిసి జవాన్లను, ప్రజలను హతమారుస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీ మోరా ్చ జిల్లా అధ్యక్షులు ఖాన్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామాంజనేయులు, ట్రెజరర్ లోకేశ్వరయ్య, భూపాల్ శర్మ, శివయ్య శెట్టి, పర్ల శివ, గోపాల్,శ్రీనులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

**క్రిష్ణగిరి,ఫిభ్రవరి14,ప్రభాతవార్త :** మండల పరిదిలోని రామకృష్ణాపురం గ్రామానికి మాలపాటి గంగాధర్(30) పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినాడు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ఈనెల 10వతేదిన భార్య మానసతో గొడవ పడ్డాడు.దీంతో ఆమె మనస్థాపానికి గురై పురుగుల మందు త్రాగినది.దీంతో ఇతనకు కూడ పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పా ల్పడినాడు. కర్నూలు జనరల్ ఆసుపత్రికి చికిత్స పొందుచూ భార్య అదే రోజు మృతి చెంది నది.ఇతను చికిత్స పొందుచూ కోలుకోలేక బుదవారం రోజు మృతి చెందినాడు.మృతుడి త ండ్రి రామచంద్రరావ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ చంద్రశేఖర్‌రెడ్డి పెర్కోన్నారు.